Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రయిటర్ : సంతోష కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాచలి కొలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 163 విశాఖపట్నం, 07 ఏప్రిల్ 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే జివిఎల్ రావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గత మూడు సంవత్సరాలుగా రాజ్యసభ ఎంపీగా ఉంటూ విశాఖ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి జీవీఎల్ నరసింహారావు. అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు విశాఖ రావడానికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్న జీవీఎల్ నరసింహారావు విశాఖ అభివృద్ధికి, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో తోడ్పాటునందిస్తారని ఇప్పటికే పలు కార్యక్రమాల ద్వారా తెలియజేసియున్నారు. జీవీఎల్ వ్యాపారాల కోసం కాకుండా ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడే వ్యక్తి. నరసింహారావు విశాఖ ఎంపీ అయితే ఉత్తరాంధ్ర ప్రాంతం ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని, అదే విధంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జీవీఎల్ నరసింహారావు కృషి చేస్తారని ఈ ప్రాంత యువత సమ్ముతోందని తెలియజేశారు రాజు గౌడ్. విశాఖపట్నం కాలుష్య కోరల్లో చిక్కుకుందని, కాలుష్యం పోవాలంటే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ కాలుష్యాన్ని తగ్గించేందుకు జీవీఎల్ నరసింహారావు ఎంతో కృషి చేస్తారని తెలియజేశారు.

ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజు గౌడ్ యూత్ అధ్యక్షతన జగదాంబలో గల కార్యాలయంలో జరిగిన సమావేశంలో దక్షిణ నియోజకవర్గం మైనారిటీ నాయకుడు సయ్యద్ ముస్తఫా, రాజ్ కుమార్, నాయుడు, రమణ, ఇతరులు పాల్గొనడం జరిగింది.

స్థానిక నాయకత్వాన్ని బలపరచండి - వలస పక్షులకు ఎన్నికల్లో బుద్ధి చెప్పండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి వైసిపి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు స్థానిక నాయకత్వాన్ని బలపరిచి వలస పక్షి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేషను ఎన్నికల్లో ఓడించాలని వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి కోరారు. ఎంపీ తోపాటు ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి సీఎం జగన్‌కు బహుమతిగా అందజేయాలని అన్నారు. స్థానిక రింగురోడ్డు పెంటకోట కన్వెన్షన్ హాల్లో వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లు సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో 175 నియోజకవర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. వైసీపీ పాలనలో నాణ్యమైన విద్య వైద్యం ప్రజలకు అందించారు. గ్రామ స్థాయిలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు అంతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే చంద్రబాబు దుష్ట అభ్యర్థిగా బ్యాంకులను మోసం చేసిన వ్యక్తి అని ధన బలంతో బీజేపీ అభ్యర్థిగా అనకాపల్లి వచ్చారన్నారు. రాజకీయ నేపథ్యం నుండి వచ్చిన తనది జన బలం రమేష్ దొధన బలం అన్నారు. అనకాపల్లిలో కార్యాలయం ప్రారంభిస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ముత్యాల నాయుడు అన్నారు అ రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ

చర్యలు వలస అవ్వా తాతలు పెన్షన్ కోసం ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. మే 13న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీకి అఖండ విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఉప ముఖ్యమంత్రి, వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి జీవన శైలి ప్రజల మనోభావాలు తెలియని సీఎం రమేష్ బిజెపి అభ్యర్థిగా అనకాపల్లికి దిగుమతి అయ్యారని విమర్శించారు. బిజెపి బ్యాంకులను దోచి ఎగనామం పెట్టిన బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు వైసీపీ నాయకుల గూర్చి మాట్లాడే అర్హత లేదన్నారు. కోపం వస్తే అలిగిఇంట్లో పడుకొనే వ్యక్తులు అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. యువకుడు, విద్యావంతుడైన భరత్‌ను అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే

(మిగతా 2లో)

ఏయూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అందించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతిభావంతులైన ఏయూ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో న్యూటెక్ సొల్ ఏషియా సంస్థ ఎం.డి డాక్టర్ సొరభ్ శేఖర్ నేతృత్వంలోని సంస్థ ప్రతినిధులు ఏయూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకోవడం, ఏయూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పన దిశగా ప్రాథమికంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏయూ తరపున సొరభ్ శేఖర్ తదితరులను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఎంఎంఆర్ విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర - ఇక వాళ్లది ఫ్లాప్ షో నే

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీ స్పీడును పెంచింది. మూడో సారి అధికారమే లక్ష్యంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగి. ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రధాని మోదీ ఉత్తర ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. శనివారం ఢిల్లీ రోడ్డులోని రెయిన్‌బో పబ్లిక్ స్కూల్ సమీపంలోని ఓల్డ్ రాధాస్వామి సత్సంగ్ భవన్‌లో సహరాన్ పూర్‌లోని బీజేపీ అభ్యర్థి రాఘవ్ లఖన్‌పాల్, ఆ పార్టీ కైరానా అభ్యర్థి ప్రదీప్ చౌదరికి మద్దతుగా సహరాన్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్ మేనిఫెస్టోపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ముస్లిం లీగ్‌తో పోల్చిన ప్రధాని మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "స్వాతంత్ర్యం వచ్చిన పుడు ముస్లిం లీగ్‌లో ఉన్న ఆలోచనే కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతిబింబిస్తోంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో

(మిగతా 2లో)

అప్పన్న చందన సమర్పణకు లక్ష విరాళం

మే 10న సింహాద్రి నాథుడి నిజరూప దర్శనం

సింహాచలం, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలము శ్రీ వరహాలక్ష్మీ నృసింహస్వామి. ఆలయంలో మే 10న అప్పన్న నిజరూప దర్శనం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే చందన సమర్పణకు సంబంధించి అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు దంపతులు శనివారం ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తిని కలిసి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దాతల సహకారంతోనే దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. ఇటీవలే సింహగిరిపై చేపట్టిన శ్రీ నార సింహమహా యజ్ఞం పూర్తి స్థాయిలో విజయవంతం కావడానికి దాతల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. చందన సమర్పణకు ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తొలి విరాళం అందచేయడం అభినందనీయం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా చందన సమర్పణకు సంబంధించి తాను లక్ష చొప్పున విరాళంగా అందించడం జరుగుతుందన్నారు. అలాగే గతంలో దేవస్థానం అమలు చేసిన స్వర్ణ కులసీదళాలు, స్వర్ణ పుష్పార్చనకు సంబంధించిన పథకాలకు బంగారము కొనుగోలు కోసం విరాళం అందజేశానన్నారు. అన్నప్రసాదానికి గతములో

(మిగతా 2లో)

ఏప్రిల్ నుంచే రూ.4వేలు పింఛను

అధికారంలోకి రాగానే చెల్లిస్తాం



రాజమహేంద్రవరం: తెదేపా అధికారంలోకి రాగానే నెలకు రూ.4 వేల పింఛను ఒకటో తేదీనే ఇళ్ల వద్ద అందిస్తామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇవ్వకపోతే ఈ నెల నుంచే రూ.4వేల చొప్పున ఏప్రిల్, మే, జూన్ పింఛన్లను జులైలో చెల్లిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చేతకానితనం, దురుద్దేశంతో కూడిన చర్యల వల్ల కొందరు పింఛనుదారులు చనిపోయారని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని మండిపడ్డారు. ఈ హత్యలు చేసిన సీఎంకు అధికారంలో కొనసాగే హక్కు లేదని, నైతిక బాధ్యత వహిస్తూ రాజినామా చేయాలని డిమాండు చేశారు. ఈ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో ప్రజలను ఇబ్బంది పెడుతూ, దాన్ని ప్రతిపక్షాలపై నెట్టే ప్రయత్నం చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. ఎవరైనా మరో ప్రభుత్వం కన్నా మెరుగైన సేవలందించి పేరు తెచ్చుకోవాలే తప్ప ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఇబ్బంది తెచ్చే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా సల్లజర్లలో బస చేసిన ఆయన విలేకర్లతో శుక్రవారం మాట్లాడారు.

ఇంటింటికీ వెళ్లి పింఛను ఇవ్వొద్దని ఈసి చెప్పలేదే

ఎన్నికల సంఘం వాలంటీర్లను పక్కన పెట్టాలని చెప్పిందే తప్ప ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేయొద్దని చెప్పలేదని చంద్రబాబు గుర్తుచేశారు. రాష్ట్రంలో 1.26 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది ఉన్నారని, ఒక్కొక్కరు నగటున 45-50 మందికి ఇస్తే రెండ్రోజుల్లో పంపిణీ పూర్తయ్యే అవకాశం ఉందేదన్నారు. వాలంటీరు వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని, తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతా కొనసాగిస్తామని చెప్పారు.

రూ.13వేల కోట్లు తమ గుత్తేదారులకు మళ్లించారు..

ప్రభుత్వం దగ్గర డబ్బులు లేనందునే ఒకటో తేదీన పింఛను ఇవ్వలేదని చంద్రబాబు విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోతామని ముందే గ్రహించి, వచ్చిన డబ్బులో రూ.13వేల కోట్లు వాళ్ల గుత్తేదారులకు దోచిపెట్టారని మండిపడ్డారు. ఇవన్నీ దాచిపెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

నా తొలి సంతకం డీఎస్సీపై

తెదేపా అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేస్తానని ప్రకటించినట్లు చంద్రబాబు చెప్పారు. జగన్ మాత్రం రాజినామా చేసిన వాలంటీర్లకు ఉద్యోగాలు ఇస్తారని చెబుతున్నారని దుయ్యబట్టారు. "నాది సమాజహితం. ఆయనది స్వార్థం. ఆయన రెచ్చగొట్టి వాళ్లతో తప్పుడు పనులు చేయించి రాజకీయ లబ్ధి పొందాలనుకునే వ్యక్తి. నేను నిరుద్యోగంతో ఉన్న యువతకు ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని ఆశపడుతున్నా. ఇది ఇద్దరి మధ్య వ్యత్యాసం" అని చంద్రబాబు చెప్పారు.

మీ ఇంటి పెద్ద కుమారుడిగా ఉంటా

"నేను మీ ఇంటి పెద్ద కుమారుడిగా ఉంటా. పింఛన్లు రూ.30తో ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను రూ.2వేలు చేశాను. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ఏడాదికి రూ.250 చొప్పున పెంచితే ఇప్పుడు రూ.3వేలకు చేరింది. అన్ని ప్రభుత్వాలు గరిష్ఠంగా రూ.1200 పెంచినప్పుడు నేను రూ.1800 పెంచాను. అన్నక్యాంటీన్లను మళ్లీ ఏర్పాటు చేస్తా" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ మాయలఫకీరు ఏ వేషంలో వస్తారో తెలియదు

"జగన్ మాయల ఫకీరుకంటే దారుణమైన వ్యక్తి. ఎప్పుడు ఏ వేషంలో వస్తారో, ఎవర్ని నాశనం చేస్తారో తెలియదు. చివరికి న్యాయమే గెలుస్తుంది. స్వార్థం కోసం అధికారులు, పారిశ్రామికవేత్తలను జైలుకు తీసుకెళ్లారు. ఇప్పుడూ అలాగే నష్టం కలిగించే పరిస్థితికి వచ్చారు. అధికారులు జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు చెప్పారు.

హంతకులకు టికెట్లిద్దారని చెళ్లెలే అన్నారు

"అన్ని వ్యవస్థలనూ సర్వనాశనం చేసి తానొక్కడినే బాగుపడాలనే స్వభావం జగన్‌ది. ఇప్పుడు ఆయన చెల్లెలే రోడ్డెక్కి తిరుగుతూ చిన్నాన్న వివేకానందరెడ్డిని చంపినవాళ్లకే టికెట్ ఇచ్చారంటున్నారు. హంతకులకు మద్దతు పలికారని చెబుతున్నారు. ప్రజలు ఆలోచించాలి" అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

స్థానిక నాయకత్వాన్ని బలపరచండి వేలసీ పట్టులకు ఎన్నికల్లో బుద్ధి చెప్పండి

నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ పార్టీలకు అతీతంగా అందించిన అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలన తనకు విజయాన్ని చేకరిస్తుందని జూన్ 4వ తేదీన విజయ శంఖారావం పూరించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్ గణేష్, కంబాల జోగులు, అన్నంరెడ్డి అదీప్ రాజ్, యువీ రమణమూర్తిరాజు (కన్నబాబు), తిప్పల నాగిరెడ్డి, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లే అనూరాధ, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళి, కార్పొరేటర్లు కొణతాల నీలిమాభాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, శరగడం చినఅప్పలనాయుడు, పలకా రవి, ఉగ్గిన అప్పారావు, మళ్ల బుల్లిబాబు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి వై వి సుబ్బారెడ్డి పూలమాలలు వేసి పునంగా నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర-ఇన్ వాళ్లేవి ఫ్లాప్ షో నే

పూర్తిగా ముస్లిం లీగ్ ముద్ర ఉంది. ఈ ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలోని మిగిలిన భాగాలపై వామపక్షాలు పూర్తిగా ఆధిపత్యం చెలాయించాయి.." అంటూ ప్రధాని మోదీ విమర్శించారు.

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని విరుచు కుపడ్డారు. యూపీకి చెందిన ఇద్దరు కుర్రాళ్ల ఫ్లాప్ సినిమా మళ్లీ విడుద లైందంటూ ఎద్దేవా చేశారు. వాళ్లిద్దరిని ఎవరూ పట్టించుకోరంటూ పేర్కొన్నారు. తాము మూడోసారి అధికారం లోకి వస్తామంటూ పేర్కొన్నారు. ఇండియా అలయన్స్ కమిషన్ల కోసమేనంటూ పేర్కొన్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కూడా ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశంసించారు.

అప్పన్న చందన సమర్పణకు లక్ష విరాళం

మూడు లక్షలు విరాళం అందజేసినట్లు చెప్పారు. కవచం కోసం 27 కేజీలు ఇత్తడి, వివిధ సామాగ్రి ఇవ్వడం జరిగింది అన్నారు.రెండు పర్యాయాలు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా సేవలు అందించే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతము గా భావిస్తున్నట్లు శ్రీను బాబు చెప్పారు. సింహాచలం గ్రామంలో జన్మించిన వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయని, అటువంటి గ్రామంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్, ఏఈవో ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత సిరి లొలికించె సింహాద్రి నాథుడిను శ్రీను బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

రాజకీయాల్లో బ్రాహ్మణ సామాజిక వర్గ భాగస్వామ్యం కోసం రాష్ట్రీయ విప్ర వారధి పిలుపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రీయ విప్ర వారధి ఆంధ్రప్రదేశ్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీ తరపున బరిలోకి దిగుతున్న ఏకైక వ్యక్తి కోన రఘుపతి అని, కావున ఆయనకు పూర్తి మద్దతు ఆర్.వి.వి ఇస్తోందని చైర్మన్ నూకల సూర్యప్రకాష్ తెలియజేశారు. పార్టీలకు అతీతంగా మన సామాజిక వర్గ అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం, మద్దతు తెలియజేయవలసిన అవసరం ప్రతి సంఘానికి ఉంది.

రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజక వర్గాలలో జనాభా ప్రాతిపదికన బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రతి పార్టీ 10 సీట్లు కేటాయించాలి. కానీ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని పార్టీలలో కేవలం ఒక్క పార్టీ ఒక్క టికెట్ మాత్రమే కేటాయించడం చాలా విచారకరం.

రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో చూపుతున్న ఈ చిన్న చూపు బ్రాహ్మణ సామాజిక వర్గం పట్ల వివక్షతగా పేర్కొనవచ్చు.

ఇటువంటి సందర్భంలో బ్రాహ్మణ సామాజిక వర్గం ఒక్కతాటిపైకి వచ్చి, ప్రతిఘటించవలసిన అవసరాన్ని నొక్కి చెబుతోంది.

రాజకీయ రంగంలో మన గళాన్ని వినిపించడానికి బ్రాహ్మణ ఓటర్లందరూ ఒక్క తాటిపైకి వచ్చి ఒకే మాటగా ఓటు హక్కు వినియోగించుకోవాలని (ఆర్ వి వి) కోరుతోంది.

ఈ చర్య రాజకీయాలలో బ్రాహ్మణ సామాజిక వర్గ ఉనికిని కాపాడుకోవడానికి, పటిష్టపరుచు కోవడానికి, ప్రాధాన్యతను నిరూపించుకోవడానికి తక్షణ అవసరం.

మునుపెన్నడు లేనంతగా ఇప్పుడు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం మరియు మన సమాజ భవిష్యత్తును కాపాడుకోవడం ప్రతి ఓటర్ బాధ్యత.

మనం జాతిని ఐక్యం చేద్దాం, బాధ్యతాయుతంగా ఓటు వేద్దాం మరియు అందరి ప్రయోజనం కోసం సానుకూల మార్పుకై పని చేద్దాం.

ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో రానున్నందున అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని పునరాలోచించుకోవాలని మరియు మా బ్రాహ్మణ సామాజిక వర్గానికి అనుకూలంగా సీట్లు కేటాయించాలని మేము కోరుతున్నాము.

రాజకీయ పార్టీలు స్పందించకుంటే మేము స్వతంత్ర అభ్యర్థులను పోటీలో పెట్టి మా ఓటు బలాన్ని, మా సామూహిక శక్తిని రాజకీయ పార్టీలకు తెలియజేస్తాం.

ప్రత్యామ్నాయంగా మా రాజకీయ ప్రాతినిధ్యం పై కొనసాగుతున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన తెలియ జేయడానికి నోటాకి ఓటు వేయాలని పిలుపు నిస్తున్నాము అని నూకల సూర్యప్రకాశ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

పారదర్శక మరియు నిస్పక్షపాతతో ఎన్నికల నిర్వహణ దిశగా చర్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి సూచించిన ప్రకారం పారదర్శక మరియు నిస్పక్షపాత ఎన్నికల నిర్వహణ దిశగా కార్యకలాపాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న చర్యలను, నిర్వహిస్తున్న విధులను రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు ఎస్.పి లను ఆడిగి తెలుసుకుని తగు సూచనలిచ్చారు. జిల్లాలో ఇంతవరకు ఫోర్మ్ డిస్పాసల్ , ఎంసిఎంసి రిపోర్ట్స్ , ఎంసిసి వయోలేషన్, గ్రీవెన్స్ కమిటీ, సెజర్ మేనేజ్మెంట్, పోలింగ్ పర్సనల్ రాండమైజేషన్ తదితర కార్యక్రమాల వివరాలను, తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. జిల్లాలో చెక్ పోస్ట్ నిర్వహణ, తీసుకుంటున్న చర్యలు గూర్చి, ఎన్నికల దృష్ట్యా చేపడుతున్న పోలీస్ బందోబస్తు వివరాలను ఎస్పి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్.పి. విజయబాస్కర్, డి.ఆర్.ఓ. బి.దయానిధి, ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి, డి.ఎస్.ఓ. కెవిఎల్ఎన్ మూర్తి, డివిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ హేమంత్, సిపివో జి.రామారావు, మత్స్యశాఖ ఎడి ప్రసాదు, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, కమాండ్ కంట్రోల్ రూమ్ లో వివిధ విభాగాల నోడల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

30,40,000/- విలువచేసే 590 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న అనకాపల్లి జిల్లా పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రోలుగుంట పోలీసులకు పెదపేట గ్రామం, గంగాలమ్మ దేవాలయం వెనుక సరుగుడు తోటలో గంజాయి అక్రమ రవాణా జరుగుతోందని అందిన సమాచారం మేరకు కొత్తకోట సిఐ ఎల్. అప్పలనాయుడు, రోలుగుంట మరియు రావికమతం ఎస్సైలు ఎల్.నురేష్, జి.ధనుంజయ నాయుడు మరియు సిబ్బంది, మధ్యవర్తులు సమక్షంలో దాడి చేసి నిందితులైన 1. కొదమ నాగరాజు(26), వాల్మీకి కులం, వ్యవసాయం, ఎం.పెదపేట గ్రామం, ఎం.కే.పట్టు పంచాయతీ, రోలుగుంట మండలం.

2. నంబారు రాజు(30) తండ్రి తాతాలు, యాదవ కులం, ప్రైవేట్ పశువుల డాక్టర్, అర్లి గ్రామం, కే.కోటపాడు మండలం.

3. వేలంకాయల కాశీరాజు, తండ్రి తాతాలు, కూలి, వెలమకాయల గ్రామం, రోలుగుంట మండలం.

అను ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్లు మరియు 30,40,000ల రూపాయల విలువచేసే 590 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుల ఫార్వర్డ్ లింక్, బ్యాక్వర్డ్ లింకు సంబంధిత నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి కె.వి.మురళీకృష్ణ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకున్న రోలుగుంట, రావికమతం పోలీసులను జిల్లా ఎస్పి అభినందించారు.

పంచాంగం

ఆదివారం 07-04-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

తిథి	: బ. చతుర్దశి రా. 02.41
నక్షత్రం	: పూర్వాభాద్ర ప. 12.14
వర్జ్యం	: రా. 09.00 ల 10.30

ప్రకటనలకు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి

పాడేరు, (విశాఖ సమావారమ్): అన్ని రాజకీయ పార్టీల వారు దిన పత్రికలలో, వివిధ చానెళ్ళలో ప్రకటనలకు, సభలు, సమావేశాలకు, ర్యాలీలు తదితర కార్యక్రమాలకు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ వారి ముందస్తు అనుమతులను పొందాలని జిల్లా రెవిన్యూ అధికారి బి. పద్మావతి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంసిఎంసి సభ్యులతో నిర్వహించిన శిక్షణా శిబిరంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రతికూల వార్తలు, ముందస్తుగా జారీ చేసిన అనుమతులకు సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలన్నారు.

మాస్టర్ ట్రైనీగా పాల్గొన్న జిల్లా ఆడిట్ అధికారి సువర్ణ ఫణి ముందస్తు అనుమతులకు దరఖాస్తు విధానం, అనుమతుల జారీ, రిజిస్టర్ల నిర్వహణ, తదితర అంశాలపై తగు శిక్షణను అందించారు. ఈ శిక్షణలో ఎంసిఎంసి సభ్యులైన డిఆర్ఓ బి. పద్మావతి, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, డివిజనల్ పిఆర్ఓ పి. రాములు, ఎన్ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారి జి. గౌరిశంకర్ రాపు, పి. సూర్య రావు, పి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను క్రమంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయటపడగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఫార్మసీ, బీఫార్మసీ, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

ఆదివారం 07-04-2024

మీడియా చూపని అబ్దుల్ కలాం !

మనం మన జీవితంలో ఇంకో కలాంను చూడలేము - పి ఎం నాయర్

కలాం గారి సెక్రెటరీగా పనిచేసిన పి ఎం నాయర్ గారిని దూరదర్శన్ పోదొన్ని వారు చేసిన ఇంటర్వ్యూలో కొన్ని భాగాలు యొక్క తెలుగు అనువాదం నా తెలుగు మిత్రుల కోసం :

1 . డాక్టర్ కలాం గారు భారత రాష్ట్రపతిగా వివిధ దేశాలు పర్యటించినపుడు ఆయన కు ఆ యా దేశాల వారు ఇచ్చిన బహుమతులను తిరస్కరిస్తే అది వారి దేశాన్ని అవమానించినట్టు వారు బాధపడతారు అని అది మన దేశాన్ని ఇరకాటం లో పెడుతుంది అని వాటిని తీసుకునే వారు. ఇండియా తిరిగి రాగానే వాటికి ఫోటో తీయించి వాటికి కేటలాగు తయారు చేయించి అన్నీ ఆర్కైవ్స్‌లో భద్రపరిచేవారు. ఆయన రాష్ట్రపతి భవన్ విడిచి వెళ్ళేటపుడు ఒక్క పెన్సిల్ కూడా వాటిలోనుండి తనతో తీసుకు వెళ్ళలేదు

2. 2002లో రంజాన్ జూలై ఆగస్ట్ నెలలో కాబోసు వచ్చింది. రాష్ట్రపతి ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆచారం మన దేశంలో. ఒక రోజు కలాం గారు నన్ను పిలిచి ఇఫ్తార్ విందుకు ఎంత ఖర్చు అవుతుంది అని అడిగారు. దాదాపు 22 లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పాను. " బాగా స్తోమత ఉన్నవారికి విందు ఇవ్వడం కోసం అంత ఖర్చు పెట్టడం అనవసరం. ఆ సొమ్మును పేదవారికి బ్లాంకెట్లు, బట్టలు, ఆహారం ఇవ్వడం కోసం కేటాయించండి అని, అనాథాశ్రమాలకు ఇవ్వమని చెప్పారు. అనాథాశ్రమాల పేర్లు ఎంపిక చేసే పని కొందరికి అప్పచెప్పారు. అందులో ఆయన ఎటువంటి జోక్యమూ చేసుకోలేదు. ఎంపిక అయ్యాక నన్ను తన రూమ్‌లోకి పిలిచి "ఈ లక్ష రూపాయలూ నా వ్యక్తిగత సంపాదన, నేను ఇచ్చే ఈ సొమ్ము విషయం ఎవరికీ చెప్పకండి" అన్నారు. నేను ఈ విషయం అందరికీ చెబుతాను అంటే ఆయన వద్దు అన్నారు. తను ఖర్చు పెట్టదగిన సొమ్ము తన సొమ్ము కూడా ఇలా ఖర్చు పెట్టిన వ్యక్తి ఇంకొకరు లేరు. ఇఫ్తార్ పార్టీ ఇవ్వని నిఖార్సయిన ముస్లిం రాష్ట్రపతి అబ్దుల్ కలాం !

3. ఆయనకీ తన మాటలకు అందరూ "ఎస్ సర్" అనాలి అనే నైజం లేదు. ఒక రోజు సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారితో చర్చల సందర్భంగా ఏమంటావు నాయర్ అని నన్ను అడిగారు.

" నో సర్ !" అన్నాను. ఆయన మౌనంగా ఉండిపోయారు. మీటింగ్ అయ్యాక ప్రధాన న్యాయ మూర్తి గారు నన్ను పిలిచి అలా అన్నారేమిటండి అన్నారు. ఆయన తరువాత నన్ను నా అభిప్రాయం చెప్పమని అడుగుతారు సర్ ! విని అవసరం అయితే తన అభిప్రాయం మార్చుకుంటారు సర్ " అన్నాను. ఆయన ఆశ్చర్యపోయారు .

4. కలాం గారు ఒక సారి తన బంధువులను సుమారు 50 మందిని రాష్ట్రపతి భవన్‌కు అతిథులుగా పిలిచారు. వారికి ఢిల్లీ చూపడానికి ఒక బస్సును ఆయన బుక్ చేయించారు. దానికి అయిన ఖర్చును ఆయన చెల్లించారు. ఒక్క అధికారిక వాహనం కూడా ఆయన వారికి కేటాయించలేదు. వారికోసం అయిన ఖర్చును లెక్క కట్టించారు. అది సుమారు రెండు లక్షలు అయ్యింది. ఆ రెండు లక్షలూ ఆయన చెల్లించారు. ఈ దేశ చరిత్రలో ఇటువంటి సంఘటన ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. ఆయన అన్నయ్యను ఒక వారం రోజులు తనతో పాటే అట్టే పెట్టుకున్నారు. ఆ రోజులకి ఆయన అద్దె చెల్లిస్తాను అంటే మాత్రం ఎవరూ ఒప్పుకోలేదు. ఒక రాష్ట్రపతి తన అన్నయ్యను తనతో పాటు అట్టే పెట్టుకున్నందుకు తన నివాసానికి తానే అద్దె చెల్లించాలి అనే నిజాయతీని మేము భరించలేము అని మేము ఒప్పుకోలేదు.

5. ఆయన రాష్ట్రపతి భవన్ వదిలి వెళ్లేముందు అందరమూ ఒక్కొక్కరుగా కుటుంబాలతో వెళ్లి కలిశాము. అందరినీ పేరు పేరునా పలకరించారు. నా భార్య కాలు విరిగినందువలన నాతో రాలేకపోయింది. ఆయన అడిగారు నా భార్య ఎందుకు రాలేదో చెప్పాను.

మర్నాడు మా ఇంటి ముందు పోలీసులు. ఏమిటి హడావుడి అని అడిగితే రాష్ట్రపతి గారు మా ఇంటికి వస్తున్నారు అని చెప్పారు.

ఇంత వరకూ ప్రపంచంలో ఏ దేశాధినేత తన వద్ద పనిచేసే ఒక ఉద్యోగి భార్య కాలు విరిగింది అని అతడి ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించడం చరిత్రలో ఎక్కడా జరగలేదు.

చివరిగా ఒక టివి వారు చెప్పిన ఆయన ఆస్తి వివరాలు :

1) 3 పేంట్లు 2) 6 షర్టులు 3) 3 సూట్లు 4) 1 వాచ్ 5) 2500 పుస్తకాలు 6) Bangalore Flat handed over to scientists community long time ago 7) ఇంచుమించు సున్నా బ్యాంకు బాలన్స్

120 మంది కోట్ల భారతీయుల ప్రేమాభిమానాలు. ఒక గొప్ప మహానుభావుడిని మనం కళ్ళతో చూశాము అనీ ఆయన నివసించిన కాలంలో మనమూ నివసించామని అందరికీ తెలియచేయ్యడం ప్రధానం.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ అఖండ మెజారిటీతో జోగారావును గెలిపించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం 20, 21వ వార్డులలో గడప గడపకు ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ప్రజల వద్దనుంచి పెద్దయెత్తున ఆశీర్వాదం స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత 58 నెలల పరిపాలన కాలంలో అన్ని వర్గాలకు కూడా న్యాయం చేస్తూ, అర్హత గల ప్రతి ఒక్కరిని కూడా ఆదుకుంటూ అభివృద్ధి, సంక్షేమం రెండు కూడా ప్రధాన అంశాలుగా చేసుకుని రాష్ట్రంలో సుపరిపాలన సాగించిన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు మళ్ళీ ప్రజలు అంతా సిద్ధపడిన నేపథ్యంలో పార్వతీపురం నియోజకవర్గం నుంచి స్థానిక శాసనసభ్యులు అలజంగి జాగారావు మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవ సారి బలిలో దిగుతున్న శుభ సందర్భంగా యావత్ నియోజకవర్గ ప్రజానీకం అందరూ కూడా చాలా సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా తమ అభిమాన నాయకుడికి తామంతా వెంట ఉన్నామని సంకేతాలు, మద్దతును బహిరంగంగానే ప్రకటిస్తూ తమ ఎమ్మెల్యేను మళ్లీ భారీ మెజారిటీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇచ్చి ఆయన్ను ముఖ్యమంత్రిగా చేసుకుంటామనే ఆశాభావం వ్యక్తం చేయడం జరుగుతుంది. 2024 సాధారణ ఎన్నికల సమరంలో పార్వతీపురం నియోజకవర్గం వైసీపీ అడ్డగా ఎదురులేని పార్టీగా అవతరించడమే కాకుండా మునుముందు మరింత బలోపేతం అయ్యేందుకు అవసరమైన ప్రతి చర్యను, ప్రతి అవకాశాన్ని వదిలి పెట్టకుండా, ప్రతి నిమిషాన్ని కూడా విడిచి పెట్టకుండా రెండు చేతులారా కష్టపడుతూ ఇటు పార్టీ కేడర్లు ఆటు ప్రజలను సమన్వయం చేసుకుంటూ క్రింది స్థాయి వరకు పార్టీని తీసుకు వెళ్తూ అహర్నిశలు శ్రమిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు . ఈ క్రమంలో మే 13వ తారీఖున జరగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్కు ఇంకా మరికొన్ని వారాలు మాత్రమే సమయం ఉండడంతో ఏ ఒక్క అవకాశాన్ని కూడా విడిచిపెట్ట కూడదనే సదుద్దేశంతో నియోజకవర్గంలో వరున పర్యటనలు చేపట్టి ప్రతి ఓటర్లు వారి గడప వద్దనే కలుసుకుని ప్రజా ప్రభుత్వానికి మళ్లీ ప్రజల ఆశీస్సులు అందజేయాలని కోరుతూ వరుస ప్రచార కార్యక్రమాలు చేపడుతూ ప్రజాక్షేత్రంలో ప్రతి గడపను రెండు మూడు సార్లు చుట్టుముట్టిన ఘనత ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి మాత్రమే దక్కుతుంది అని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నేడు పార్వతీపురం పురపాలక సంఘం బెలగాం ప్రాంతంలో గల 20, 21వ వార్డులలో ఎమ్మెల్యే పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని మే 13 వ తారీఖున జరగనున్న సాధారణ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి జగనన్నను ఆశీర్వదించాలని అలానే ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి పోటీ చేయుచున్న తనను కూడా గెలిపించి ఆశీర్వదించాలని అలజంగి జోగారావు కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రతి గడప వద్దన కూడా ప్రజలు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యేకు ఎదురు వచ్చి స్వాగతం పలికి ఆశీర్వదించి మళ్లీ తమ మద్దతు మీకే ఉంటుంది అని తెలుపుతూ మాట ఇవ్వడం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, స్థానిక వార్డుల కన్వీనర్లు సామల లలిత కుమారి, చందాన ఆనంద్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, కౌన్సిలర్ సభ్యులు చీకట్ అనురాధ, తెలుగు బోదయ్య, సువ్వాడ లావణ్య, రణభేరి చిన్నం నాయుడు, నిమ్మకాయల సుధీర్ కుమార్, ఎర్ల త్రినాథ, బొత్స ఆనంద్, జే దివ్య, పి జయంతి, స్టేట్ బ్రైక్లర్లు మజ్జి నాగమణి, సీనియర్ నాయకులు పాల సత్యన్నారాయణ, పల్లి భాను ప్రకాష్, మజ్జి నన్నాసి నాయుడు, కేతిరెడ్డి రాధవ మాస్టారు, జక్కు చిన్నం నాయుడు, నచివాలయం కన్వీనర్లు ఆకుల శ్రీనివాసరావు, అల్లి విజయలక్ష్మి, జి గాయత్రి, ఎస్ చంద్ర, కోమటి వెను కుమారి, గోళ్ళు పద్మజ, మరడాన తవిటి నాయుడు, బొంగు సురేష్, సువ్వాడ శ్రీనివాసరావు, పాత గొరి శంకరరావు, సూరిబాబు, సీరిన శ్రీనాథ, నాగరాజు, జి చిరంజీవి, చింతాడ లక్ష్మి, జగన్నాథం టెంపుల్ చైర్మన్ పాలవలస శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ తీల్ల శివున్నాయుడు, వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాథ రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు మీ ఇంటి భవితకు గ్యారెంటీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు సీఎం రమేష్, కొణతాల రామకృష్ణ విజయాన్ని కోరుతూ మహిళ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ మాజీ చైర్మన్ కొట్టి ఉమా ఆధ్వర్యంలో శనివారం కొట్టి వీధి, సరిసా వారిదొడ్డి, లక్ష్మీనారాయణ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ ఉమ్మడి మేనిఫెస్టోలో కార్యక్రమాల్ని, సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కోడలు పూజిత మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్‌కు తాము కొత్త అయినప్పటికీ ప్రజా సమస్యల పట్ల సీఎంరమేష్ ముందు ఉంటారని, సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం అధికారులను సంప్రదిస్తూనే ఉంటారని, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తామని ప్రాంతాల పట్ల బేధాభిప్రాయాలు ఉండవని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా నిబద్ధతతో పనిచేస్తారని రానున్న కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా సామాజికంగా, ఉండే విధంగా సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం చదువుకున్న పిల్లలు ఎంతమంది ఉన్నా 15000 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాల్లో గ్యాస్ బండ సంవత్సరానికి మూడు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 1500 ప్రతి నెల ఇస్తారని, 50 సంవత్సరాలు వచ్చిన బీసీలకు 4,000 పెన్షన్ ఇటువంటి పథకాల వల్ల మహిళలు ఆర్థికంగా తమ కుటుంబ పోషణకి ఇబ్బందులు లేకుండా చంద్రబాబు విజన్‌తో ప్రవేశపెట్టారు అన్నారు. ప్రతి ఒక్కరూ జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణకు గ్లాసు గుర్తు పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్‌కు కమలం గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపిస్తారని, మీ ఆశీర్వాదం కావాలని ఇంటింటిని సందర్శించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ చెల్లెలు విజయ, మరదలు విజయశ్రీ, తెలుగు మహిళ నాయకురాలు ప్రసన్న లక్ష్మి, హేమ, భారతి, సరోజ, పార్వతి, నాగమణి, శ్రీలత, కుమారి, నాగరత్నం, తదితరులు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పార్టీ రహితంగా, సంక్షేమ ఫలాలు అందిస్తున్నది జగన్మోహనరెడ్డి అని విశాఖ వైస్సార్సీపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. సింహాచలంలో శనివారం కాపు ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

అందరికీ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. సమస్య న్యాయమైనదైతే చెప్పాల్సిన అవసరం లేకుండానే హామీ ఇవ్వండి ఖచ్చితంగా పరిష్కరిద్దామని ఆమె సూచించారు . సింహాచలంలో పంచ గ్రామాల భూ సమస్య పై జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు.

కాపులను రాజకీయం గా గుర్తించింది వైస్సార్సీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని భీమిలి ఎం ఎల్ ఏ, వైసీపీ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవితో బాటు పలు మంత్రిత్వ పదవులు ఇచ్చి కాపు జాతిని గౌరవించింది జగనన్న అని అన్నారు.పేదవాడు బాగుండాలంటే సీ ఎం గా జగనన్న ఉండాలన్నారు. విశాఖ బ్రాండ్ వాల్యూను పెంచుకోవాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వైసీపీ అధికారం లోకి రావాలన్నారు. ఎవరికైనా అందుబాటులో వుండే రెండు పోస్టుల్లో చేసిన ఉన్నత విద్యావంతురాలు ఝాన్సీలక్ష్మి ఎంపీ అతే మనందరికీ గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి స్వామి, కొరెల శ్రీనివాస నాయుడు ఉత్తరాంధ్ర తూర్పు కాపు అధ్యక్షులు, లంక. మోహన్ రావు, తోట. రాజు, బి.ఎన్. మూర్తి, ఎన్ని. భాస్కర రావు, ఎర్ర. వరం రావు 98 వార్డ్ ఇంచార్జ్ వైస్సార్సీపీ, కర్రి. స్వామి, కార్పొరేట్ బ్యాంకు ప్రెసిడెంట్, మణి శంకర్ నాయుడు మాజీ గ్రంధాలయ చైర్మన్, కోరాడ వెంకట రావు, జడ్పీటీసీ ఆనందపురం, వెంకటరావు ఎంపీపీ ఆనందపురం, లంక సత్తిబాబు, గెడలా మురళి కృష్ణ, మధురవాడ సంగం అధ్యక్షులు, రెడ్డి వెంకట రమణ, ఆనందపురం లక్ష్మి, గంగాధర్ స్వామి, రామారావు ఎంపీటీసీ ఆనందపురం, రౌతు వెంకట రావు, లంక సత్యనారాయణ వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు.

బొత్స ఝాన్సీలక్ష్మి, అవంతి శ్రీనివాసరావుల సమక్షంలో జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు వైస్సార్సీపీ పార్టీలో చేరారు.

66వ స్టూడెంట్ కౌన్సిల్ వీడ్కోలు వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సెయింట్ జోసఫ్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా "ఫేర్ వెల్" వేడుకలు సెయింట్ జోసఫ్ కళాశాలలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ డా.సిస్టర్ . సైజ తెలిపారు.

శనివారం ఉదయం 10 గంటలకి కళాశాల పూర్వ విద్యార్థిని, సీనియర్ గైనకాలజిస్ట్, రోషిని హెల్త్‌లిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ చేకూరి రమామణి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినుల్లో మానవ విలువల ఆవశ్యకతతో పాటు ఈ పోటీ యుగంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళ్ళాల్సిన అవసరాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. స్టూడెంట్ కౌన్సిల్ సభ్యుల్ని అమె అభినందించారు. కళాశాల సాధిస్తున్న ప్రగతిని ముఖ్య సలహాదారు డా॥ ఇ. హరిణి వివరించారు.

మిస్ సెయింట్ జోసఫ్ పోటీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇంటర్మీడియట్ నుండి సమీనా, బి.సవ్య డిగ్రీ నుండి మోనిక, డ్యుతి పోస్ట్ గ్రాడ్యుయేషన్ నుండి ఉక్తిత నాయుడు, రాజసు లోచన విజేతలుగా నిలిచారని డా॥ హరిణి తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు వివిధ పోటీల్లోని విజేతలకు ముఖ్య అతిథి పురస్కారాలు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినుల పాటలు, నృత్యాలు, లఘు నాటికలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ప్రెసిడెంట్. మధ్యాహ్నం 2 వరకు జరిగిన వేడుకల్లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వెయ్యికి పైగా విద్యార్థినులు పాల్గొన్నారని ప్రెస్ ఇన్ చార్జ్ డా॥ పి.కె. జయలక్ష్మి తెలిపారు. కౌన్సిల్ సంపాదార్లు సిస్టర్ జైస్, పావని, పవన్, ప్రమీల, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ పాల్గొన్నారు.

విజయ్ చంద్ర ప్రచార హోరు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పణుకు పేటలో పసుపు జెండా ఎగవేస్తాం. మాది భరోసా అంటూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్రకు బొట్టుపెట్టి ఆశీర్వదించారు మహిళలు, పెద్దలు. మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్రకు ఉత్తేజం కలిగిస్తూ ముందుకు సాగారు పణుకు పేట గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



5 నిమిషాల్లో గ్లోయింగ్ స్కిన్ పొందడానికి 'ఈ' ఫేషియల్ ప్యాక్

అందమైన మెరిసే చర్మం కావాలన్నదే అందరి కోరిక. నేడు చాలా మంది తమ ముఖాన్ని, చర్మాన్ని కాంతివంతంగా ఉంచుకోవడానికి అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. మార్కెట్‌లో లభించే సరికొత్త క్రీములను ముఖానికి పూయడం, పార్లర్‌కు వెళ్లడం, ఎండకు భయపడి ఎయిర్‌కండీషనర్‌లో ఉండడం వంటి వాటి ప్రయత్నాలే ఉంటాయి.

నిజానికి పీటన్నింటిని పాటించడం వల్ల మనకు మెరిసే చర్మం లభించదు. మన చర్మం సహజసిద్ధంగా మెరిసిపోవాలంటే అతిగా చేయాల్సిన అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా మీ దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవడం.

బిజి వర్క్ షెడ్యూల్ నుండి సొమరితనం వరకు, మనలో చాలా మంది మన చర్మానికి మనం కోరుకునే దానికంటే తక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అయితే ఈ 5 నిమిషాల ఫేషియల్‌తో సొమరితనం ఉన్నవారు కూడా ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని పొందవచ్చు. ఇక్కడ మీరు మెరిసే చర్మాన్ని పొందడానికి 5 నిమిషాల్లో చేసుకోగలిగే ఫేషియల్ ప్యాక్ గురించి తెలుసుకోవచ్చు.

అవసరమైనవి: మెరిసే చర్మం మంచి ఆరోగ్యానికి చిహ్నం. మరోవైపు, పొడి లేదా సెన్సిటివ్‌గా ఉన్న చర్మం మీ ఉత్తమమైన చర్మం కంటే తక్కువగా ఉంటుంది. మీ చర్మం మెరుస్తూ ఉండటానికి మీరు గంటల తరబడి పార్లర్‌లో గడపాల్సిన అవసరం లేదుబి బదులుగా, మీకు సరైన పదార్థాలు అవసరం. అవి రోజ్ వాటర్, టొమాటో, అలోవెరా జెల్ మరియు ముల్తానీ మిట్టి.

క్లెన్సింగ్: ముందుగా మీ చర్మంలోని మురికి మరియు చనిపోయిన చర్మ కణాలను శుభ్రపరచడం ద్వారా ప్రారంభిద్దాం. తర్వాత, కొద్దిగా రోజ్ వాటర్ తీసుకుని, మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీ ముఖమంతా అప్లై చేయండి. ఇది టోనర్‌గా పనిచేస్తుంది. మీ చర్మ రంధ్రాలను బిగించడంతో పాటు, రోజ్ వాటర్‌లో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అవి చర్మానికి మేలు చేస్తాయి. అందువల్ల, ఇవి చర్మ సమస్యలను నివారిస్తాయి.

స్క్రబ్బింగ్: తరువాత, మీరు స్క్రబ్ చేయాలి. మీ ముఖాన్ని శుభ్రపరిచేటప్పుడు టొమాటో ఉపయోగించడానికి ఉత్తమమైన పదార్థం. టొమాటోలను సగానికి సగం పొడవుగా కట్ చేసి, వాటిని వృత్తాకార కదలికలలో చర్మంపై రుద్దండి. ఇది చర్మంపై డార్క్ స్పాట్‌లను తొలగించడంలో సహాయపడుతుంది. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడంలో కూడా ఇది మేలు చేస్తుంది. టొమాటోలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి.

మసాజ్: ఇప్పుడు మసాజ్ కోసం కలబంద రసాన్ని మీ అరచేతి చేసుకుని చర్మంపై కొన్ని నిమిషాలు రుద్దండి. కలబందలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉండటం వల్ల అవి మీ చర్మాన్ని కాంతివంతంగా మరియు మృదువుగా చేస్తాయి. కలబంద ప్రయోజనాలు మీకు మృదువైన చర్మాన్ని అందిస్తాయి మరియు వృద్ధాప్య సంకేతాల రూపాన్ని తగ్గిస్తాయి.

ముల్తానీ మట్టి: మీ 5-నిమిషాల ఫేషియల్ యొక్క చివరి దశ మీ ముఖానికి తక్షణ మెరుపు కోసం ఫేస్ ప్యాక్‌ని అప్లై చేయడం. తరువాత, ముల్తానీ మట్టిని నీరు, పాలు లేదా పెరుగుతో మిక్స్ చేసి మీ ముఖానికి ఒక నిమిషం పాటు అప్లై చేయండి. ముల్తానీ మట్టి మీకు స్పష్టమైన చర్మాన్ని అందించడంలో సహాయ పడుతుంది మరియు మీ ముఖంపై ఉన్న అన్ని మొటిమలు లేదా వృద్ధాప్య సంకేతాలను వదిలించుకోవడానికి మీకు సహాయం చేస్తుంది.

ఈ విటమిన్లు తీసుకుంటే పాట్ట ఆరోగ్యంగా ఉంటుంది

గట్ హెల్త్ పైనే మన పూర్తి శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టివేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గట్ హెల్త్ సరిగ్గా లేకపోతే ఎసిడిటీ, గ్యాస్, అజీర్ణం, పొత్తికడుపు తిమ్మిరి, పుల్లని త్రేనుపు, గుండెల్లో మంట, నిరాశ వంటి సమస్యలు ఎదురవుతాయి. గట్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే, ఇతర భాగాల్లోనూ సమస్యలు వచ్చే ముప్పు ఉంటుంది. గట్ హెల్త్‌ను కాపాడుకోవడానికి సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. అయితే, కొన్ని విటమిన్లు ప్రత్యేకంగా గట్ ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. ఇవి గట్ హెల్త్ మెరుగుపరుస్తాయి.

విటమిన్ ఎ : విటమిన్ ఎ కొవ్వులో కరిగే విటమిన్, ఇది రోగనిరోధక పనితీరులో కీలకపాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ గట్ లైనింగ్ హెల్త్ కాపాడటానికీ.. ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరించే కణాల విభిన్నం, సమగ్రతను నియంత్రించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఏ గట్ లైనింగ్ పోషకాలను సరిగ్గా గ్రహించేలా చేస్తుంది, హానికరమైన పదార్థాలు రక్తప్రవాహంలోకి రాకుండా చేస్తుంది. విటమిన్ ఏ సమృద్ధిగా పొందడానికి.. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, గుమ్మడి పండు, జామ పండు, కాలేయం, చెన్నా, టొమాటో వంటి ఆహారాలు తీసుకోండి.

విటమిన్ డి : విటమిన్ 'డి' ని "సన్‌షైన్ విటమిన్" అని పిలుస్తారు. విటమిన్ డి ఎముక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. విటమిన్ డి రోగనిరోధక వ్యవస్థను మాడ్యులేట్ చేయడానికి, ప్రేగులలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి లోపం ఇన్ఫ్లమేటరీ పేగు వ్యాధి, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ వంటి అనారోగ్యాలకు దారితీస్తుందని అధ్యాయనాలు చెబుతున్నాయి. విటమిన్ డి పొందడానికి ఉదయం, సాయంత్రం పూట 15 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండండి. మీ ఆహారంలో కాడ్, షార్క్ చేపల కాలేయ నూనె, పాలు, క్యాబేజీ, గుడ్లు వంటి ఆహారాలు తీసుకోండి.

బి గ్రూప్ విటమిన్స్ : బి1 (థయామిన్), బి2 (రిబోఫ్లావిన్), బి3 (నియాసిన్), బి6 (పిరిడాక్సిన్), బి9 (ఫోలేట్), బి12 (కోబాలమిన్)తో సహా బి విటమిన్లు పేగు ఆరోగ్యాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. జీర్ణవ్యవస్థలో ప్రయోజనకరమైన బ్యాక్టీరియా కమ్యూనిటీ అయిన గట్ మైక్రోబయోమ్‌కు మద్దతు ఇవ్వడంలో బి విటమిన్లు కీలక పాత్ర పోషిస్తాయి. బి విటమిన్లు పొందడానికి, మీ ఆహారంలో కోడిమాంసం, పాలు, గుడ్లు, మొక్కజొన్న, గోధుమ, మొలకెత్తే గింజలు, ఆకుకూరలు, ధాన్యాలు, పండ్లు తీసుకోండి.

విటమిన్ సి : ఇది నీటిలో కరిగే విటమిన్. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుంచి గట్ లైనింగ్‌ను రక్షించడానికి సహాయ పడుతుంది. గట్ లైనింగ్‌ను రక్షించే.. కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా మద్దతు ఇస్తుంది. సిట్రస్ జాతి ఫలాలు (నిమ్మ, ఉసిరి), జామకాయలు, టొమాటో, ఆకుకూరల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది.

రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతున్నారా?



రాత్రి త్వరగా నిద్రపోయి, తెల్లవారుజామునే నిద్రలేవాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే, మనలో చాలామంది దీనికి రివర్స్ ఫాలో అవుతూ ఉంటారు. ఈ డిజిటల్ యుగంలో యువత, కాలేజి స్టూడెంట్స్ అర్ధరాత్రి వరకు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందేసుకుని కూర్చుంటున్నారు. కొందరు పనిలో పడి రాత్రి 12 దాటినా మెలకువగానే ఉంటున్నారు. రాత్రి బాగా పొద్దుపోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా లేవడం వల్ల మన 'జీవ గడియారాలో ఎన్నో మార్పులు జరుగుతాయని నిపుణులు అంటున్నారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్ట్రన్, సర్రే యూనివర్సిటీలు ఇటీవల జరిపిన పరిశీలన ప్రకారం రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారిలో డయాబెటిస్, మానసిక సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు, ఉదరకోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతాయని వెల్లడైంది.

ఆయుర్దాయం తగ్గిపోతుంది

లాన్సెట్ ఆరోగ్య అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలోని 3757 మందిని ఒక బృందం పరిశీలించింది. 16.7 సంవత్సరాల పరిశోధన తర్వాత, 40 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు నిద్రపోవడానికి ఎక్కువ సమయం తీసుకునేవారి ఆయుర్దాయం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి నిద్ర చాలా ముఖ్యమైన అద్యయనం స్పష్టం చేసింది.

అభిజ్ఞా పనితీరు దెబ్బతింటుంది రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం వల్ల జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం వంటి అభిజ్ఞా విధులు దెబ్బతింటాయి. ఇది ఏకాగ్రత, ఉత్పాదకతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం నిద్ర చాలా అవసరం. దీర్ఘకాలిక నిద్రలేమి అభిజ్ఞా పనితీరు, మానసిక స్థితి, మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

బరువు పెరుగుతారు నిద్ర విధారం క్రమరహితంగా ఉంటే హార్మోన్ల సమతుల్యతపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆకలి, జీవక్రియలను నియంత్రిస్తాయి. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారికి ఊబకాయం, అధిక బరువు ముప్పు పెరుగుతుంది. నిద్ర అస్థిరంగా ఉన్నప్పుడు, లెప్టిన్, గ్రెలిన్ వంటి ఆకలి, సంపూర్ణతను సూచించే హార్మోన్లు అసమతుల్యత చెందుతాయి. దీనివల్ల ఆహారం ఎక్కువగా తింటూ ఉంటారు. కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేసే సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. తద్వారా బరువు పెరుగుతారు.

రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది దీర్ఘకాలిక నిద్ర లేమి రోగనిరోధక వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శరీరానికి స్థిరంగా తగినంత విశ్రాంతి లేనప్పుడు, అవారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే దాని సామర్థ్యం రాజీ పడుతుంది. అవసరమైన రోగనిరోధక కణాలు, ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గిపోతుంది.

షుగర్ పెరుగుతుంది. 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం మధుమేహం నిర్వహణను గణనీయంగా క్లిష్టతరం చేస్తుంది. నిద్రలేమి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరానికి మరింత సవాలుగా మారుతుంది. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతే.. హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ కారకాలు డయాబెటిస్ ఉన్న వ్యక్తుల్లో బ్లడ్ షుగర్ లెవల్స్‌ను తగ్గించడం కష్టం అవుతుంది.

కిడ్నీలు కాపాడుకోవాలంటే ?

ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రి పాలవుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని నిపుణులు చెబుతున్నారు. సొంత అలవాట్లను నియంత్రించుకో లేకపోవడంతో శరీరానికి హాని కలుగుతుందని అంటున్నారు. మధ్య వయస్సు వచ్చేసరికి కిడ్నీ సంబంధింత వ్యాధికి గురికాకుండా ఉండాలంటే చిన్న వయసు నుంచే కొన్ని ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏయే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలో ఇక్కడ తెలుసుకోండి.

అధికంగా ఉప్పు వినియోగం: ఆహారంలో ఉప్పు వినియోగం ఎక్కువగా ఉండకూడదు. అధిక ఉప్పు వినియోగం అధిక రక్తపోటుకు కారణమవుతుంది. దీంతో మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంటుంది.

అధిక ప్రోటీన్ తీసుకోవడం : ప్రోటీన్ మన శరీరానికి ఎంతో ముఖ్యం. కానీ అధిక ప్రోటీన్ తీసుకోవడం మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు సూచిస్తున్నారు. యువత మాంసాహారం వంటి అధిక ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని లిమిట్‌లో తీసుకోవాలని సూచిస్తున్నారు.

అతిగా టీ, కాఫీ తాగడం: టీ, కాఫీ, ఇతర కెఫిన్ కలిగిన పానీయాల అధిక వినియోగం మూత్రపిండాలపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో, ప్రజలు అలసటను నివారించడానికి ఇలా చేస్తారు, ఇది దీర్ఘకాలికంగా ప్రమాదకరంగా ఉంటుంది.

వేయించిన ఆహారాన్ని తినడం: ఎక్కువ నూనె, వేయించిన ఆహారం తింటే అధిక బరువుకు కారణం అవుతుంది. ఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. ఫ్రైస్ ఫుడ్, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ లేదా చికెన్ ఫ్రైస్ వంటి వాటిని తినే అలవాటు ఉంటే మానుకోండి.

మద్యం సేవించడం: మద్యపానం అలవాటు అన్నింటికీ ప్రమాదమే. ముఖ్యంగా కిడ్నీ సంబంధిత వ్యాధులకు కారణం అవుతుంది. మద్యం ఎక్కువగా తీసుకునే వారి కిడ్నీలు త్వరగా పాడవుతాయి. మద్యపానానికి ఎంత దూరంగా ఉంటే మీరు అంత ఆరోగ్యంగా ఉంటారు.

మీరూ క్రీమ్ బిస్కెట్లు తింటున్నారా?

చాలా మంది బిస్కెట్లు ఇష్టంగా తింటుంటారు. క్రీమ్ బిస్కెట్లు, సాల్ట్ బిస్కెట్లు, బేకరీ బిస్కెట్లు, క్రీమ్ క్రాకర్లు, మేరీ బిస్కెట్లు ఇలా ఆకలిగా అనిపించిన ప్రతిసారి ఇష్టమైన బిస్కెట్లు లాగిచేస్తుంటారు. సాధారణంగా బిస్కెట్లు మనకు ఆల్ టైమ్ ఫేవర్ స్నాక్స్. బిస్కెట్ ప్యాకెట్, ఓ నీళ్ల బాటిల్ ఉంటే చాలు ఆకలి క్షణాల్లో మాయం అవుతుంది.

చాలా మంది ఒకేసారి ప్యాకెట్‌లోని 8-10 బిస్కెట్లు తింటుంటారు. కానీ ఇది ఎంతమాత్రం మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా తినడం వల్ల శరీరానికి అనేక విధాలుగా హాని తలపెడుతుందట. ముఖ్యంగా జీర్ణ సమస్యలు రావచ్చు. మలబద్ధకం సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు.

ముఖ్యంగా క్రీమ్ బిస్కెట్లలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఫ్యాట్ కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో క్రీమ్ బిస్కెట్లు తింటే బరువు వేగంగా పెరుగుతారట.

బరువు పెరగడం వల్ల బ్రెగ్గిజరైడ్స్, కొలెస్ట్రాల్ సమస్యలు వస్తాయి. అందువల్లనే ఆకలిగా అనిపించినప్పుడు బిస్కెట్లు లాగిచేయకూడదట. పొరపాటున కూడా క్రీమ్ బిస్కెట్లు తినకూడదు. ఇది గుండె సమస్యల ప్రమాదాన్ని పైతం పెంచుతుంది.క్రీమ్ బిస్కెట్ల తీపి రుచి మరింతగా ఆకట్టుకుంటుంది. ఈ బిస్కెట్‌లోని తీపి సమస్యకు ప్రధాన కారణం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ రకమైన బిస్కెట్ కడుపులోకి చేరిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిని త్వరగా పెంచుతుంది. షుగర్ ఉన్నవారు క్రీమ్ బిస్కెట్లు తినకూడదు.

క్రీమ్ బిస్కెట్లలో బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీయానిసోల్, బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీటోల్యూన్ అనే రెండు పదార్థాలు ఉంటాయి. ఈ రెండు శరీరానికి చాలా హానికరం. బిస్కెట్లను మైదా పిండితో తయారు చేస్తారు. కానీ ఓట్స్‌తో తయారు చేసిన బిస్కెట్లలో క్రీమ్ ఉండదు. మైదాతో తయారు చేసే క్రీమ్ బిస్కెట్లలో కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. వీటిని రోజూ తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకం వస్తుంది.

అందుకే కళ్ల చుట్టూ నల్లటి వలయాలు

రాత్రిళ్లు కంటి నిండా నిద్రపట్టకపోయినా, పని ఒత్తిడి, ఎక్కువ సేపు ల్యాప్‌టాప్ లేదా మొబైల్ స్క్రీన్ చూడటం వంటి పలు కారణాల వల్ల కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. లైఫ్‌స్టైల్ డార్క్ సర్కిల్స్ సమస్య మరింత తీవ్రతరం చేస్తుంది. అయితే, ఇది కేవలం స్ట్రెస్, నిద్రలేమి, స్క్రీన్ చూడటం వల్ల మాత్రమే కాకుండా శరీరంలో పోషకాహార లోపం వల్ల కూడా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయి.

ప్రతి రాత్రి నిద్రపోయే ముందు కంటి చుట్టూ క్రీమ్ వాడటం వల్ల నల్లటి వలయాలు పెరగకుండా నిరోధించలేం. అందుకు ఆహారంపై కూడా దృష్టి పెట్టాలి. పోషకాహార లోపం వల్ల కూడా నల్లటి వలయాలు పెరుగుతాయి. విటమిన్ ఎ చర్మంపై యాంటీ ఏజింగ్ ఇంగ్రిడియంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మం స్థితిస్థాపకతను పెంచడంలో సహాయ పడుతుంది. ముడతలు, చర్మ అలర్జీలను నివారించడానికి పనిచేస్తుంది. విటమిన్ ఎ కంటి చుట్టూ నల్లటి వలయాలను తొలగించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆహారంలో ఎరుపు-పసుపు-ఆకుపచ్చ క్యాప్సికమ్, బొప్పాయి, పాలకూర వంటి కూరగాయలు, పండ్లను అధికంగా తీసుకోవాలి.

చర్మ సంరక్షణ కోసం విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తినడం చాలా అవసరం. విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్ పెరుగుదలకు సహాయపడుతుంది. ఇది చర్మానికి రక్త ప్రసరణను పెంచి కణాలకు ఆక్సిజన్ సరఫరాను అందిస్తుంది. కాబట్టి మీ రోజువారీ ఆహారంలో నిమ్మ, ఉసిరి, బెర్రీలు మొదలైనవి ఉండేలా చూసుకోవాలి.

చర్మ సంరక్షణలో విటమిన్ ఇ కూడా చాలా అవసరం. ఇది చర్మంపై ముడతలు, కళ్ల చుట్టూ ఉబ్బినట్లు ఉండటాన్ని నివారిస్తుంది. విటమిన్ ఇ లోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. విటమిన్ ఇ అధికంగా ఉండే వాల్ నట్స్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్ మొదలైన వాటిని రోజువారీ ఆహారంలో తీసుకోవాలి.

కళ్ల చుట్టూ నల్లటి వలయాలను తగ్గించడంలో విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి. విటమిన్ కెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది చర్మంపై మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి కూరగాయలు ఎక్కువగా తినాలి. శరీరంలో ఐరన్ లోపం ఉన్నా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఐరన్ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. కణాలకు ఆక్సిజన్‌ను అందించి.. కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. పప్పులు, బెల్లం, వివిధ కూరగాయలు, పండ్లలో ఐరన్ అధికంగా ఉంటుంది.

పటిక బెల్లం ఆరోగ్య ప్రయోజనాలు

పటిక బెల్లం నీటిలో క్రిమినాశక, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ పటిక బెల్లం నీటిని తాగితే ఏమి జరుగుతుందో తెలుసుకుందాము. శరీరంలోని అంతర్గత లేదా బాహ్య రక్తస్రావాన్ని తగ్గించడానికి పటిక నీరు చాలా ఉపయోగపడుతుంది. దగ్గు, శ్లేష్మం లేదా కఫం పున్నవారు ఈ నీటిని తాగితే ఉపశమనం కలుగుతుంది.

పటిక నీరు అన్ని రకాల ఇన్ఫెక్షన్లను, శరీరక మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పటిక నీరు శరీరం నుండి వ్యర్థాలను తొలగించడం ద్వారా డిటాక్స్ ప్రక్రియను ప్రారంభిస్తుంది. పటిక నీరు సరైన మోతాదులో తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. పటికను తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పటిక బెల్లం తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గి, హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది.

మిసిమి

దింకవాత్మక పారమ్యతం

విశిష్ట విమర్శకులు

ఆచార్య ఎస్.వి. జోగారావు

– వెలమల సిమ్మన్న

(నిన్నటి తరువాయి)

ముందుమాటలు డాక్టర్ పెన్మెత్స వేంకట రాజు, యస్.టి.వి. రాజగోపాలాచార్యులు గార్లు రాశారు. ఇందులో నాలుగు వ్యాసాలు వున్నాయి. 1) అభిజ్ఞాన శాకుంతలం-ఇతి వృత్త నిర్వహణం, 2) కాళిదాసు నాటక కళా పారమ్యం 3) శృంగార రసపోషణం 4) హంస పదిక. "అభిజ్ఞాన శాకుంతలం" కాళిదాసు నాటకంలోనే కాదు, సంస్కృత నాటక వ్యాయ ప్రపంచంలో గొప్పది.. అందుకే "కావ్యేషునాటకం రమ్యం, నాటకేషు శకుంతలా" అని విఖ్యాతి చెందింది. ఇందులో కథ పాతది. ప్రఖ్యాతమైంది కూడా. కాళిదాసకవి పరిష్కారం కొత్తది. సంస్కృత సాహిత్యంలో రూపక ప్రక్రియకు ఎనలేని ప్రాముఖ్యం వుంది. "అభిజ్ఞాన శాకుంతలం" నాటకంలో ఐదు అంకాలు వున్నాయి. ఇతివృత్త నిర్మాణంలో కాళిదాసు తన ప్రతిభను ప్రదర్శించి సహృదయ పాఠకులకూ, నాటకం చూసే వారికీ, ఆనందాన్ని కలుగజేశారు. మహా భారత కథను నాటకంగా మలచడంలోనే కాళిదాసు గొప్పతనం బయట పడుతుంది. "మాళవికాగ్నిమిత్రం", "విక్రమోర్వశీయం అనే రెండు నాటకాల్లోనూ కాళిదాసు తన కళా ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. శాకుంతలంలో పరిణత ప్రజ్ఞుడైన ఒక మహాశిల్పి యొక్క సిద్ధ హస్తమే మనకు గోచరిస్తుంది. అంచేత కాళిదాసు "నాటకత్రయం"లోనే కాక సర్వ సంస్కృతనాటక వ్యాయ ప్రపంచంలోనే శాకుంతల నాటకం ఒక విశిష్టస్థానం అర్హించింది. కాళిదాసు ప్రతిసన్నివేశాన్ని కడు సమర్థంగ నడిపాడు. నాటక శిల్పాన్ని రమణీయంగా ప్రదర్శించాడు. పాత్ర పోషణలో కూడా కడు జాగ్రత్తలు తీసుకున్నాడు కాళిదాసు. రస పోషణలో కాళిదాసు కడుదిట్ట. ఈ నాటకంలో శృంగార రసపోషణ చెప్పకోదగ్గది.

"అభిజ్ఞాన శాకుంతలం"లో విచిత్రమైన నేపథ్యం వున్న పాత్ర హంసపదిక "ఒకప్పుడా దుష్యంతుని నవయౌవన వసంత వాసరములలో అతని మధురానుభవ మాకందశాఖిపై ఏకాంతముగా ఆలవోకగా ఎలుగెత్తిన మత్తకోకిల యామె. తన జీవిత మంతా అంతులేని హేమంతముగా వేగించుచున్న వియోగ యోగి యామె!" అని రావుగారు హంస పదిక గూర్చి రాశారు. శాకుంతలం పంచమాంక ప్రారంభంలో హంసపదిక పాత్ర జీవిత ప్రస్తావుంది. ఆమె నేపథ్యజీవి. ఆ పాత్రకు రంగప్రవేశం లేదు. "ఆధునిక విమర్శక లోకమున కందని కవితా కళా రహస్యము నసుశీలించి ఆ కాళిదాస మహాకవి అంతర్యమును బహిర్గతము చేసినట్టివారు ప్రముఖ విద్వత్పరిశోధక తపస్వి, కవితా వచస్వి ప్రాచార్య శ్రీయస్వీ జోగారావు గారు".

-యస్.టి.వి.రాజగోపాలాచార్యులు.

6. కాదంబరీ స్వాదం : "శ్రీ జోగారావు తన కిష్టమైన మన్మథుని ప్రాబల్యమును గురించి, బాణభట్టారకుని రచనలోగల వైశిష్ట్యమును ఏర్పికూర్చి వక్కాణించినాడు. "బాణోచ్ఛిష్ట మిదం సర్వమ్మ"ను సూక్తిని కాదంబరీ మహాకావ్యమందలి వర్ణనల సాహాయ్యమున చక్కగ నుగ్గడించినాడు. బూరుగుచెట్టును వర్ణించు సందర్భమున బాణుని ధ్వని రచనాపాటవమును నేర్పుగా వివరించినాడు. చంద్రాపీడ కాదంబరీ పవిత్ర ప్రణయమును మహాశ్వేతా పుండరీకుల ప్రణయ విరహ శృంగార సంగీతమును శ్రీ జోగారావు చక్కగ నాలపించినాడు, కాదంబరీ మహాశ్వేతల స్నేహశీలమును, పత్రలేఖాపాత్ర స్నేహ వైచిత్రిని కడుచక్కగ నటుంకించినాడు. వైశంపాయనుని శుకనాస గ్రహణ నైజమును సొంపుగా జెప్పినాడు. ఒక్క విషయమును మాత్రము చెప్పదలచినాను. "కాదంబరి" లోని వర్ణనల కథాప్రాధాన్యమున కడ్డురావు."

ద్వివేదుల రామకృష్ణ సంగమేశ్వరరావు ఇది సెప్టెంబర్ 1988లో వెలువడింది. "కాదంబరి" కావ్యానికి రాసిన వ్యాసాలు "కాదంబరీ స్వాదం". భట్ట బాణుడు మహాకవి అనీ, కాదంబరి గొప్ప కావ్యం అనీ జోగారావు గారు కొనియాడారు. ఇందులో 1) కాదంబరీ మహాకావ్య మధుర సందేశం 2 వర్ణనావైదగ్ని 3) బాణ భట్టారకుని సూక్తి వైచిత్రి అనే మూడు వ్యాసాలు వున్నాయి. దీన్ని ఆవుల సాంబశివరావుగారికి అంకితం ఇచ్చారు. ఇందులో 22 పేజీలు వున్నాయి. ముందుమాట ద్వివేదుల రామకృష్ణ సంగమేశ్వర రావు గారు రాశారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ వారు దీన్ని ప్రచురించారు.

"1960లో నాలంకటం నేను కాదంబరి చదువు కున్నాను. భట్ట బాణుడు ఏడవ శతాబ్ది పూర్వార్ధంనాటి హర్ష వర్ధన సభ్రాట్టు ఆస్థాన కవి. "కాదంబరి" కావ్యం ద్వారా ప్రపంచానికి అద్భుతమైన సందేశం ఇచ్చాడు. భట్టబాణుడు. **(తరువాయి రేపటి సంచికలో)**

కొబ్బరి తోటలో కాణతాల కాఫీ విత్ కేడర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి దిశగా ముందడుగు వేద్దామని టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక గవరపాలెం దిబ్బ వీధి కొబ్బరి తోటలో శుక్రవారం ఉదయం జరిగిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు దేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొబ్బరి తోటలో కళ్యాణ మండపం, జగన్నాథ స్వామి ఆలయం అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తామన్నారు.

జనసేన గుర్తు గ్లాసు బిజెపి గుర్తు కమలం లపై తమ అమూల్యమైన ఓటు వేసి తమ విజయానికి సహకరించాలని కోరారు. బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తనయుడురిత్విక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా ల ఇంటికి వెళ్లి తలుపుకొట్ట గలిగే వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక సీఎం రమేష్ అని అటువంటి వ్యక్తిని మనం గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి కావలసినటువంటి పరిశ్రమలు, అభివృద్ధి ఏదైనా మనం సాధించుకోవచ్చని అన్నారు. మళ్ళ సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, తెలుగుదేశం నాయకులు డా॥ నారాయణ రావు, సూరే సతీష్, జనసేన పార్టీ నాయకులు విల్లూరి హరికృష్ణ, మళ్ల శ్రీను, దూలం గోపి, బిజెపి నాయకులు కొణతాల అప్పల రాజు, 18,19,27 వార్డుల తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు మరియు మిత్రపక్షల ఆధ్వర్యంలో ప్రధాన పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యాజమాన్యాలకు వ్యతిరేకంగా కార్మికులు నినదించారు.

ఈ ధర్నాను ఉద్దేశించి యు. రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం కావాలని కార్మికులకు జీతాలు చెల్లించడంలో జాప్యం చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. 2500 కోట్ల రూపాయలు అమ్మకాలు జరిగిన కనీసం 80 కోట్లతో కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో యాజమాన్యం లేదని ప్రభుత్వ అదేశాలతోనే కార్మికులకు జీతాలు చెల్లించడంలో జాప్యం చేస్తుందని ఆయన అన్నారు. కార్మికుల కనీస అవసరాలను తీర్చుకోలేని స్థితికి తీసుకువచ్చి వారిని మానసికంగా, ఆర్థికంగా అణచివేయాలనే దుర్మార్గపు ఆలోచనలు తక్షణం విరమించుకోవాలని ఆయన వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాజమాన్యం తీవ్రం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు నైటిదాస్, మిత్రపక్షాల ప్రతినిధులు డివి రమణారెడ్డి, డి. సురేష్ బాబు, సిఎస్ సన్యాసిరావు మాట్లాడుతూ యాజమాన్యం క్రమశిక్షణ పేరుతో కార్మికులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. అదే విధంగా కార్మిక హక్కులను కాపాడవలసిన గుర్తింపు యూనియన్ నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. యాజమాన్యంతో గుర్తింపు యూనియన్ సమన్వయ లోపం వల్లే నేడు కార్మికులకు జీతాలు అందలేదని వారు వివరించారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న యాజమాన్య వైఖరిని గుర్తింపు సమర్థిస్తోందని, దీనివల్లన కార్మికుల్లో అసంతృప్తి పెరిగి కర్మాగారంలో ఉత్పత్తి ఉత్పాదకతలపై తీవ్ర పరిణామాలు చూపుతాయని వారు అన్నారు. కనుక ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తక్షణం యాజమాన్యం కార్మికులకు జీతాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కెఎం శ్రీనివాస్, పి భాను మూర్తి, శ్రీనివాస్, రమణమూర్తి తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

15లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం ధరఖాస్తు

విజయనగరం: ఎన్నికల విధులను నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది అంతా పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 15వ తేదీలోగా ఫారమ్-12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సెక్టార్ అధికారులు, రవాణా సిబ్బంది, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు తదితర సిబ్బందికి కూడా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్, రైల్వే, పోలీస్ తదితర 33 అత్యవసర సేవల విభాగాల సిబ్బందికి కూడా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్లు, ఓటింగ్ ప్రక్రియకు చేయాల్సిన ఏర్పాట్లు, హోమ్ ఓటింగ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, నామినేషన్ స్క్రూటినీ పూర్తయిన 48 గంటల్లోగా పోస్టల్ బ్యాలెట్ల పత్రాల ముద్రణ పూర్తి కావాలని ఆదేశించారు. మే 5,6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. దీనిపై ఆర్ఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది ఇబ్బంది పడకుండా, తగిన వసతి, మౌలిక సౌకర్యాలు ఉన్నచోట్ల ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసి, ఓట్ల స్వీకరణ నిర్వహించాలని చెప్పారు. భద్రీకరణ కోసం ప్రతీ కేంద్రం పద్దా ఇద్దరు గెజిటెడ్ అధికారులను అందు బాటులో ఉంచాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలను బయటకు ఇవ్వకూడదని, అక్కడికక్కడే జారీ చేసి, ఓటింగ్ పూర్తి చేయించాలని స్పష్టం చేశారు. హోమ్ ఓటింగ్కు వచ్చిన దరఖాస్తులను బట్టి, ఇంటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన బృందాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎన్డి అనిత, ఆర్ఓలు, నోడల్ అధికారులు, తాశిల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే మా ధ్యేయం - సిఐటియు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిపీఎంసీ గాంధీ బొమ్మ వద్ద స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం చేస్తున్న దీక్షలో భాగంగా మూడు సంవత్సరాల నాలుగో రోజు జరిగిన సందర్భంగ జగదాంబ జోన్ ముక్త కళాశాలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకాలలో భాగంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయాలని అమ్మనివ్వకపోతే మూసేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం మీకు తెలిసినదే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దాన్ని ప్రతిఘటించే పరిస్థితుల్లో లేకపోవడం ప్రతిపక్షాలు కూడా బిజెపితో కలిసి వెళ్ళటం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేయడమేనని ఒక్క సిఐఎం పార్టీ అధ్వర్యంలో వామపక్షాలు మాత్రమే స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకోవడంలో నిమగ్నమై ఉన్నాయని ముక్త కళాసి యూనియన్ నాయకులు ఎం సుబ్బారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో DYFI నాయకులు కె గణేష్, ఎల్లాజి, శ్రీనివాస, పెద్ద సంఖ్యలో ముక్త కళాసిలు పాల్గొన్నారు. CITU ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి కూడా పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్నకు గరుడ సేవ

సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాద్రి అప్పన్న గరుడ సేవ సింహాచలం ఆలయంలో శనివారం ఉదయం వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తి అయిన గోవిందరాజ స్వామిని అత్యంత సుందరంగా అలంకరించి గరుడ వాహనంపై అధిష్ఠింపచేసి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రపుష్పం మంగళ శాసనాల తర్వాత భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

కేజీహెచ్‌లో మత్స్యకారుల్ని పరామర్శించిన మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నడిసంద్రంలో బోటు తగలబడిపోయిన సంఘటనపై అన్ని వర్గాలూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ సంఘటనలో 9మంది మత్స్య కారులకు గాయాలు కాగా క్షతగాత్రులు అధికారులు కేజీహెచ్‌కు తరలించి వైద్యం చేయిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, తదితరులు జాలర్లను పరామర్శించారు. గాయాలపాలైన వారిలో కొంతమంది ఐసీయూలో ఉన్నారని తెలుసుకుని వారి పరిస్థితిపై మేయర్ కేజీహెచ్ వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో డి.శ్రీను అనే వ్యక్తి ఎడమ కాలు విరిగిపోవడంతో ఆరోగ్యం ఎలా ఉందంటూ మేయర్ అతడిని పలకరించి తెలుసుకున్నారు. జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఏడు ముఖ్యమైన హామీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రకటించిన మేనిఫెస్టోలో ఏడు ముఖ్యమైన హామీలున్నాయని ఏపీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ తెలిపారు. ముఖ్యంగా జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు రోజుకు ఒక్కొక్కరికి నాలుగు వందల రూపాయలతో పాటు పట్టణాల్లో పేదలకు ఉపాధి లభించేలా పథకం రూపొందించరన్నారు. అలాగే పిఎంఎస్‌పి చట్టంలోని మార్పులు తీసుకు రానున్నట్టు రామకృష్ణ చెప్పారు. ఎం ఎస్ పి కి చట్ట పరమైన హోదాతో పాటు దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టి అందరికీ సమాన న్యాయం చేయనున్నారని యాదవ్ స్పష్టం చేసారు. అధికారంలోకి వచ్చిన ఇదేళ్లలో కేంద్రపరిధిలో 30లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తారని మేనిఫెస్టోలో ప్రకటించారాని స్పష్టం చేసారు. కాగా దేశ వ్యాప్తంగా పేద మహిళలను ఆదుకునేందుకు అర్హులైన మహిళలకు ఏటా లక్ష రూపాయలు అందచేయనున్నట్టు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో పాటు జాతీయ నాయకులు మేనిఫెస్టో పొందుపరిచరన్నారు. అవే కాకుండా రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్ట్ లతో పాటు, ప్రత్యేక హోదా, రాజధాని అంశాలు కూడా కాంగ్రెస్ తోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అద్భుతమైన పథకాలను అందుకోవాలని యాదవ్ ప్రార్థించారు.

ఎపిజిఎల్ఐ శాఖ డిజిటల్ సేవలపై 8న సమావేశం

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ డిజిటల్ సేవలపై సోమవారం నాడు జిల్లా ఖజనా కార్యాలయం పరిధిలోని డిడిఓలతో సమావేశం నిర్వహిస్తున్నట్టు జిల్లా ఖజనా మరియు లెక్కల అధికారి ఆర్.ఎ.ఎస్.కుమార్ మరియు ఎపిజిఎల్ఐ శాఖ సహాయ సంచాలకులు జి.హైమవతి ఒక ప్రకటలో తెలిపారు. జిల్లా ఖజనా కార్యాలయం పరిధిలోని డిడిఓలందరు సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా సమగ్ర ఫైనాన్సు కాంప్లెక్సులోని జిల్లా లెక్కల మరియు ఖజనా కార్యాలయంనకు హాజరు కావాలని కోరారు. డిడిఓల సిబ్బంది యొక్క యొక్క ధృవీకరణ పాలసి వివరాలు ఎపిజిఎల్ఐ బాండ్లు సంబంధిత ఉప ఖజనా అధికారుల ద్వారా పొందవలయునని తెలిపారు.

జగన్ దుష్ట పాలన కు బటన్ నొక్కి ఇంటికి పంపే రోజులు దగ్గరలో ఉన్నాయి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్మోహన్ రెడ్డి దుష్ట పాలనకు బటన్ నొక్కి ప్రజలు ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఉమ్మడి అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. జీవీఎంసీ విలీన గ్రామమైన కె.ఎన్.ఆర్ పేటలో శనివారం ఉదయం జరిగిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ పాల్గొన్నారు.

తెలుగు దేశం పార్టీ 84వ వార్షు ఇన్‌చార్జ్ మాదంశెట్టి నీలబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొణతాల మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, రాష్ట్రంలో అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి పోయిందని విమర్శించారు అంతేకాకుండా ఆంధ్ర రాష్ట్రం లో మద్యం, గంజాయి, ఇసుక, మైనింగ్ భూ కబ్జాల మీద ఉన్నటువంటి శ్రద్ధ అభివృద్ధి మీద పెట్టి ఉండుంటే ఈరోజు మనకి పరిస్థితి వచ్చేది కాదని, బటన్ నొక్కుతు న్నాను అక్క చెల్లెలు ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాను అని చెబుతూ అదే అక్క చెల్లెమ్మ దగ్గర పన్నుల రూపంలో రూపాయి తీసుకొని పావలా తిరిగి ఇస్తున్నాడు అన్న సంగతి గ్రహించాలని అన్నారు. ఇదంతా చూస్తుంటే పూర్వకాలం "…. గిల్లి జోల పాడిన" సామెత గుర్తొస్తుందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా ఈ విధంగా ఉందని అన్నారు. తెలుగుదేశం చంద్రబాబు జనసేన పవన్ కళ్యాణ్ బిజెపి నరేంద్ర మోడీ ముగ్గురు త్రిమూర్తులూ కలవడం మన అదృష్టం అని ఈ కలయిక వల్ల ఖచ్చితంగా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపేందుకు ఇక ఏ శక్తులు ఈ త్రిమూర్తులు దగ్గర పని చేయవని అన్నారు. మీరందరూ ఈ నెల రోజులు పాటు కష్టపడి ఉమ్మడిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు జనసేన గ్లాస్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి ఓటు బిజెపి కమలం గుర్తుపై వేసే విధంగా ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను వివరిస్తూ ప్రభావతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మీరు అడిగిన మీ ప్రాంత సమస్యలపై మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ప్రాంత నాయకులతో చర్చించి మీ సమస్యలన్నీ నూటికి నూరు శాతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, చూచుకోండ రమణ, జాజిమొగ్గల అప్పలరాజు, యర్రా వెంకట సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు సిరిపిల్లి ప్రసాద్, చేబోలు దుర్గాప్రసాద్, యీతా గోపీ, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ముందు గ్రామంలో మోది గుండమ్మ అమ్మవారికి కొణతాల పూజల సమర్పించారు.



ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం ఉగాది పురస్కారాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గో ఆధారిత ప్రకృతి వ్యవసాయమును ప్రోత్సహించడానికి ఉగాది పురస్కారాలు - 2024 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఉడ శివాజీపాలెంలోని తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అందరికీ హృదయ పూర్వక ఆహ్వానం పలుకుతున్నా మన్నారు. భారతీయ విద్యా కేంద్రం, జూనియర్ కాలేజీ, విశాలాక్షి నగర్, విశాఖపట్నంలో 7 ఏప్రిల్ (ఆదివారం) సాయంత్రం 4 గంటల నుండి 6:30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రైతులు, పర్యావరణ ప్రేమికులు, భూమి గురించి పనిచేసే కార్యాకర్తలు, సమాజ శ్రేయోభిలాషులు ఒక వేదిక మీదకు చేర్చాలని ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, విశాఖపట్నం సంకల్పించిందన్నారు. కావున ఉగాది పురస్కారాలు - 2024 కార్యక్రమంనకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సాయిబాబు, మురళీధర్, అశోక్ బాబు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి

పార్వతీపురం/కొమరాడ, (విశాఖ సమాచారమ్): ఎండతీవ్రతల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిఎంఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం పరశురాంపురం గ్రామంలో ఉపాధిహామీ వేతన దారులకు వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి అవగాహన కల్పించారు. బయట ఉష్ణోగ్రతలు కారణంగా శరీరం ఎక్కువ నీరు,లవణాలను కోల్పోతుందని, వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సిన అవశ్యకత ఉందని, నీరు, నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్, కొబ్బరినీళ్లు, ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న మొదలగు ద్రావణాలు త్రాగుతూ ఉండాలన్నారు. పనుల నిమిత్తం ఉదయం ఇంటి దగ్గర బయల్దేరే ముందు తప్పని సరిగా ద్రవరూపంలో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, త్రాగు నీరు వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది వద్ద గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ ప్యాకెట్‌ను నీటిలో కలిపే విధానాన్ని అక్కడ వైద్య సిబ్బందిచే చేసి చూపించి, అక్కడ ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ వడదెబ్బకు గురయ్యే సమయంలో తలనొప్పి, తలతిరగడం, వికారం, జ్వరం, స్పృహ కోల్పోవడం, అపస్మారక స్థితి మొదలగు లక్షణాలు ఉంటాయని వివరిస్తూ,ప్రాథమికంగా వెంటనే చేపట్టాల్సిన చర్యలను ఒక డెమో రూపంలో చేయించి, ప్రదర్శించి అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. వెంటనే దగ్గర్లో చల్లని నీడ ప్రదేశానికి తీసుకువెళ్ళి, తడిగుడ్డతో శరీరాన్ని రుద్దుతూ ఉండాలని,స్పృహలో ఉన్నప్పుడే మాత్రమే నీరు త్రాగించలని అన్నారు.ఇంకా అపస్మారక స్థితిలో ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి, ఆసుపత్రికి తరలించాలన్నారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పరిశీలన చేశారు. పిల్లలకు తరచుగా నీరు త్రాగించాలని ఎవరికైనా జ్వరం అనిపిస్తే వెంటనే తెలియజేయాలన్నారు.

డ్రైడే కార్యక్రమం : గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని డిఎంఓ పరిశీలించారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు గుర్తించడం పై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. జ్వర లక్షణాలున్న వారు ఎవరైనా ఉన్నారా అని తెలుసుకున్నారు. జ్వర నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్య నారాయణ, ఏఎన్ఎం విజయకుమారి, వైద్య సిబ్బంది రామకృష్ణ, లత, ప్రమీల, ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ సిబ్బంది ఎల్లయ్య, జ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పరవాడ ముఖ చిత్రం ఎలా ఉండబోతోంది!

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడలో వైసీపీ కి బిగ్ షాక్. వైసిపి సీనియర్ నేత మాజీ సర్పంచ్ చుక్కా పయనం ఎటువైపు అని సందేహాలు వస్తున్నాయి. ఎమ్మెల్యే చుక్క రాము నాయుడుకు ఇచ్చిన మాట నెరవేరుతుందా అంటూ చుక్క వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. గత 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకై అహర్నిశలు కృషిచేసిన నేతగా చుక్క కు మంచి పేరు తెచ్చి పెట్టింది. గత పంచాయతీ ఎన్నికల్లో వైకాపా పార్టీ నుంచి ఇద్దరూ పోటీలో ఉండటం వలన అందులో ఒకరైన చుక్క రామునాయుడుని ఎమ్మెల్యే పెందుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశ చూపించి పోటీ నుంచి తప్పుకునేలా చేశారు. పరవాడ ప్రజలు, చుక్క వర్గీయులు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదనే పెద్ద మచ్చ ఎమ్మెల్యేకు ఏర్పడింది. మరో పక్క పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు మౌనం వహిస్తున్నారు. ఈ మౌనం వెనక కారణాలు ఏమిటి అన్న ప్రశ్న, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఇద్దరు సీనియర్ నేతలు, దీని అంతటికి ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్న తీరే కారణమా? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.

వైసిపి ఎమ్మెల్యే అదీప్ రాజ్ తీరు నచ్చక గత కొన్ని నెలలుగా ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వైసిపిలో అంటి అంటనట్లు వ్యవహరిస్తున్నారు చుక్క, సిరిపురపులు.

ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండరని వైకాపా వర్గీయుల మాట. పెందుర్తి ఎమ్మెల్యే అవసరం ఉన్నపుడు ఒకలా అవసరం లేనప్పుడు ఒకలా ప్రవర్తిస్తారు అని చుక్క వర్గీయులు అంటున్నారు.

పెందుర్తి మార్కెట్ చైర్మన్ పదవి విషయంలో చుక్కాకు మొండి చేయి చూపించారు ఎమ్మెల్యే. ఎన్నికల సమయం దగ్గర పడటంతో మద్దతు కొరకు పరవాడలో చుక్కా స్వగృహంకి ఎమ్మెల్యే అదీప్ వెళ్ళారు. మరోపక్క వైసీపీ ఎమ్మెల్యే తీరు నచ్చకే పరవాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు ఎమ్మెల్యే కార్యక్రమానికి డుమ్మా కొట్టారా అని సందేహాలు చక్కర్లు కొడుతున్నాయి.

ఎమ్మెల్యే వస్తున్నాడని సమాచారం తెలిసిన సిరిపురపు కావాలనే దూరంగా ఉన్నారంటూ వుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇదే ఇప్పుడు పరవాడలో హాట్ టాపిక్‌గా మారిపోయింది.

గతంలో జరిగిన అన్ని విషయాలు మనసులో ఉంచుకోవద్దని ఈసారి తమ ప్రభుత్వం వస్తే చుక్కాకు తగు న్యాయం చేస్తానని చుక్కా అనుచరుల ముందు ప్రస్తావించారు ఎమ్మెల్యే అదీప్ రాజ్.

గతంలో ఇదే చుక్క ఇంటి ముందు మీరు మాట ఇచ్చి తప్పారు. ఈసారి ఎలా నమ్మాలని ఎమ్మెల్యేని ప్రశ్నించారు చుక్కా అనుచరులు.

చుక్కా అనుచరులు అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేశారు ఎమ్మెల్యే.

రాజకీయ ముఖచిత్రం ఈసారి పరవాడలో ఎలా ఉండబోతోంద్ వేచి చూడాల్సిందే!

వేధింపుల నుంచి రక్షణ కోరితే ఫోన్ బ్లాక్ చేయమన్నారు

తనను ఒక వ్యక్తి వేధిస్తున్నారు అని చిన ముసిడివాడకు చెందిన విజ్ఞాన రమా దేవి విచారం వ్యక్తం చేశారు. అమె డాబా గార్డెన్స్‌లో గల వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు మీడియా సమావేశంలో మాట్లాడారు. తన స్వస్థలం అంబాజ పేట అని తెలిపారు. తాను గతంలో వివాహం చేసుకుని కొన్ని కారణాల వల్ల విడాకులు తీసుకున్నాను అన్నారు. తనకు హనుమ కొండకు చెందిన దేవాజు శరత్ బాబు 2006లో చాట్ ద్వారా పరిచయం అయ్యారు అని తెలిపారు. మేన్ పవర్ సప్లయర్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు.

ఇద్దరం 2006 నుంచి ఫోన్‌లో మాట్లాడుకుంటున్నాం. అన్ని విషయాలు షేర్ చేసుకునే వాళ్ళం. 2019లో మెసెంజర్ ద్వారా పెళ్లి చేసుకుంటాను అని అడిగారు. అప్పుడు తన స్వంత ఊరు వెళ్లి పోయాను. అతనితో పెళ్లికి తాను నిరాకరించడం వల్ల అతనికి కోపం వచ్చింది. తన ఆరోగ్యం బాగోనందున అతనితో పెళ్లి ఇష్టం లేదు అన్నాను. కానీ, అతను తాను అన్ లైన్ లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు, ఎందరినో మోసం చేసినట్టు ప్రచారం చేశాడు. కాగా, 2019లో ఫోన్ పోయింది. 2021లో కాలుకి అపరేషన్ చేయించుకున్నాను. తాను ఇప్పటి వరకు తండ్రితో కలిసి వున్నాను అని తెలిపారు. అపరేషన్ సమయంలో సహాయం కోసం తన ఊరు నుంచి వచ్చిన కొండ్రు జ్యోతి తనను ఇబ్బంది పెట్టారు. తన తండ్రి చనిపోవడంతో భూమి అమ్మకానికి పెట్టాము అన్నారు. కానీ, అతను భూమి అమ్మకానికి అడ్డం పడ్డారు. శరత్ బాబు స్నేహితుడు, తిరుపతికి చెందిన జనసేన నాయకుడు నుర్జోగి లోవరాజు ఫోన్ చేసి ఇష్టానుసారం తిడుతున్నారు. పెందుర్తి పోలీసు స్టేషన్ కి వెళితే ఫిర్యాదు తీసుకోవడం లేదు. సైబర్ క్రైమ్ స్టేషన్‌కు కూడా వెళ్ళినా న్యాయం జరగడం లేదు. ఫోన్ నంబర్ మార్చండి అని పోలీసులు సలహా ఇస్తున్నారు. శరత్ బాబు ఉంపుడుగత్తెగా వుండాలి అని బలవంతం చేస్తున్నారు అని విచారం వ్యక్తం చేశారు. తాను ఎక్కడ వున్నా అక్కడికి వచ్చి ఇబ్బంది పెడతాను అని బెదిరిస్తున్నారు అని వాపోయారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి అతని మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

వైర్ రాడ్ మిల్ 2 ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైజాగ్ స్టీల్ ప్లాంట్ వైర్ రాడ్ మిల్ 2ని స్థాపించిన అచిర కాలంలోనే వార్షిక ఉత్పత్తి 6 లక్షల టన్నుల రికార్డ్ స్థాయి ఉత్పత్తి సాధించింది. ప్లాంట్ లో సూతన వేతన ఒప్పందం ఇంకా అమలు కాసప్పటికీ, ప్రొడక్షన్ ఇన్సెంటివ్‌ని భారీగా తగ్గించినప్పటికి, ఇతర ఆర్థిక ప్రయోజనాలు నిలిపివేసినప్పటికీ, కార్మికులు ప్లాంట్ మీద మమకారంతో, బాధ్యతతో, ఆకుంఠిత దీక్షతో, రేయింబవళ్లు కష్టపడి పని చేసి రికార్డ్ స్థాయిలో గత ఆర్థిక సంవత్సరం 6 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించిన సందర్భంగా డబ్ల్యు. ఆర్. యం 2 ఉద్యోగులందరికి ప్రోత్సాహక బహుమతులు అందించాలని సీజటీయూ ఆధ్వర్యంలో సి.జి.యం (వర్క్స్) అజయ్ కుమార్ పాతిరి, సి.జి.యం. (మిల్స్) శ్రీనివాస్ ప్రసాద్, డి.జి.యం. (ప్లాంట్ హెచ్ ఆర్) చక్రవర్తి, వైర్ రాడ్ మిల్ 2 విభాగాధిపతి కె.వి. దినకర్‌లను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ కార్యక్రమంలో సీజటీయూ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యూ రామస్వామి, డబ్ల్యూ ఆర్ యం 2 కార్యదర్శి సి.హెచ్. అరుణ్, అధ్యక్షులు ఆర్. రామ్మోహన్, ట్రిప్ట్ డ్రైవర్ కర్రి శ్రీనివాస్, యస్. సంతోష్ కుమార్, టి. శ్రీనివాసులు, వి. వీరేష్ తదితరులు పాల్గొన్నారు

జీవీఎంసీ 81వ వార్డులో జనసేనలో చేరిన 50 మంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జీవీఎంసీ 81వ వార్డు పాత ముసునిపాలెట్ 16వ వార్డుకు చెందిన పతివాడ భాస్కరరావు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో సుమారు 50 మంది అనుచరులతో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకొని కండువా కప్పుకున్నారు.

ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో యువత మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు అయ్యారన్నారు. ఇటువంటి పరిపాలనను చూస్తున్న యువత ప్రజలు మంచి పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు ఎటువంటి స్వార్థ ప్రయోజనం లేని మంచి ఆశయాలు ఉన్న పవన్ కళ్యాణ్ నాయకత్వాలను యువత కోరుకుంటున్నారని అందువలన రోజురోజుకీ జనసేనకి ఆదరణ పెరుగుతుందని అందువల్లనే యువత అంతా వేరే పార్టీల నుంచి జనసేనకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 81వ వార్డు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొత్త అమావాస్య జాతరకు సిద్ధమైన అనకాపల్లి శ్రీ నూకాంబిక ఆలయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర కొత్త అమావాస్య, ఉగాది ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ. ఈనెల 7 నుండి వచ్చేనెల 8 వరకు నెలరోజుల పాటు అమ్మవారి కొత్త అమావాస్య ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని, జాతర, కొత్త అమావాస్యకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. క్యూ లైన్లు, చలువపందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు దృష్టిలో పెట్టుకొని క్యూ లైన్‌లో ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నపిల్లలకు పాలు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని పేటిలోపాటు మెడికల్, ఫైర్, జీవీఎంసీ, విద్యుత్, శాఖ అధికారులు కూడా ఏర్పాటు చేస్తున్నారని అని తెలియజేశారు. ఈనెల 26న అమ్మవారి మూలవిరాట్ దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

నూరు శాతం పోలింగ్‌కు సహకారం అందించండి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికలలో నూరుశాతం పోలింగ్ జరిగే విధంగా సహకారం అందించాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల అధికారి, ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. వివిధ రాజకీయ పార్టీల నేతలతో తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లు, ప్రచార కార్యక్రమాల అనుమతులు, ర్యాలీలు, సభలు, సమావేశాలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు అనుసరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేస్తామని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు ఏజవంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ ప్రక్రియ కీలకమన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేయడంలో అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సభలు, సమావేశాలు నిర్వహించ కూడదని చెప్పారు. ర్యాలీలకు, సభలు నిర్వహణకు 48 గంటల ముందుగా రిటర్నింగ్ అధికారి నుండి అనుమతులు పొందాలని స్పష్టం చేసారు. ముందుగా దరఖాస్తు చేసిన పార్టీలకు ముందుగా అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. పరం-1లో నామినేషన్ స్వకరణపై ప్రకటన చేస్తామని అన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరిస్తామని చెప్పారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే రిటర్నింగ్ కార్యాలయంలోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. నామినేషన్లు చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయాన్ని అనుసరించి నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుందన్నారు. రాజకీయ నేతల వద్ద పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులను, సబ్బందిని తిరిగి సొంత శాఖకు పంపించాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డిప్యూటేషన్లు రద్దయ్యాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాహశీల్దార్ కె. సుధాకర్, నోడల్ అధికారి సువర్ణ ఫణి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించుటకు జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్సీలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. శనివారం జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. గంజాయి, మద్యం, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దులో ఉండే చెక్ పోస్ట్‌లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. జప్తు సమయంలో వ్యాపారులు, సాధారణ పౌరుల విషయంలో అచితూచి అడుగు వేయాలని, వారిని ఎటు వంటి ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని, ఇందుకు రాష్ట్ర మంతా ఒకే విధానాన్ని అనుసరించేలా త్వరలో ఒక విధానాన్ని రూపొందించ నున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకును నియమించిందని, వీరు నేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో పనిచేస్తుంటారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. తమ కార్యాలయం నుండి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయిలోనే సమగ్రమైన వివరణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి పార్వతీపురం శాసన సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణ, ఎస్డీసి ఆర్ వి సూర్యనారాయణ, నోడల్ అధికారులు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి. కరుణాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, సహాయ పోస్టల్ సూపరింటెండెంట్ ఇమంది మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్‌టి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పటిష్టంగా నిర్వహించుటకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. నాలుగు నియోజక వర్గాలలో 48 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 36 స్టాటిక్ సర్వేలియన్స్ బృందాలు, 16 వీడియో సర్వేలియన్స్ బృందాలు, 4 వీడియో వ్యూయింగ్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాల పనితీరు కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షించడం జరుగుతోందని ఆయన చెప్పారు. ప్రజలు సమాచారాన్ని 1950 టోల్ ఫ్రీ నంబరుతో సహా సి విజిల్, ఆన్‌లైన్ విర్యాదుల విభాగంలో సైతం అందించవచ్చు అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తమ తనిఖీలు ముమ్మరం చేయాలని, ఎన్నికల ప్రలోభాలకు సంబంధించి ఎటువంటి రవాణా జరుగుతున్నా, కార్యకలాపాలు సాగుతున్న నిర్ణీత సమయంలో తనిఖీలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. సి విజిల్ ఫిర్యాదుల పరిష్కారంలో మరింత వేగాన్ని పెంచాలని ఆయన స్పష్టం చేశారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద వెబ్ కాస్టింగ్ విధిగా చేయాలని ఆయన ఆదేశించారు. అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద గట్టి నిఘా ఉండాలని, మద్యం, గంజాయి, ఇతర సామగ్రి రవాణాకు అవకాశం ఉండని ఆయన సూచించారు. ప్రచారాలకు రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణ, ఎస్డీసి ఆర్ వి సూర్యనారాయణ, నోడల్ అధికారులు జిల్లా ఆర్. డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, సహాయ పోస్టల్ సూపరింటెండెంట్ ఇమంది మురళి, తదితరులు పాల్గొన్నారు.

గంటాను కలిసిన విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు మేడపాటి రవీంద్ర

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు మేడ పాటి రవీంద్ర రెడ్డి భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేడపాటి రవీంద్ర ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, ఆనందపురం మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బిజెపి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యెలూరి ధర్మవతి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, గంజ్రెడ్డి వెంకట్రావు, లేంక అప్పలనాయుడు, పి.చిన్నారావు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్ళీ వైసిపి వస్తే కొత్త ట్యాక్స్‌లు కట్టాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో కొత్త టాక్స్ అమలవుతోంది. చివరికి ఎన్నికల్లో నిలబడే వైసీపీ అభ్యర్థులు కూడా ప్రజల సొమ్ము, వ్యాపారులు సొమ్ము బలవంతంగా తీసుకుని ఆ సొమ్ముతో ఎన్నికల్లో నిలబడాలని ఆలోచన చేస్తున్నారు. అందుకు ఉదాహరణ మొన్న చోడవరంలో జరిగిన ఘటన. ఒక మారుమూల ప్రాంతంలో వ్యాపారం చేసుకున్న వ్యాపారిని ఈ వైసీపీ నేతలు టార్గెట్ చేసి అడిగిన సొమ్ము ఇవ్వలేదని తమ చేతిలో ఉన్నటువంటి అధికారాన్ని ఉపయోగించి భయభ్రాంతులకు గురిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా వైసిపి ఆపలంబిస్తుంది ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థులు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి వ్యాపారులను బెదిరిస్తున్నారు. వారి నుంచి కోట్లలలో సొమ్మును లాక్కుంటున్నారు. అదే సొమ్ము ఎన్నికల్లో పంచి పెడుతున్నారు. మళ్లీ ఇదే ప్రభుత్వం వస్తే జీ టాక్స్, వైసీపీ ఎమ్మెల్యే టాక్స్, అనే రెండు టాక్సు కట్టుకుని జీవనం సాగించాల్సిందే. ఇప్పటికే చెత్త పన్ను లాంటి చెత్త ఆలోచన చేసినటువంటి చెత్త ప్రభుత్వానికి ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలి. వైసీపీ పెద్ద కుట్రకు తెర తీస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నటువంటి ప్రజా వ్యతిరేకత తట్టుకోలేక, చివరికి సీఎం మేమంతా సిద్ధం యాత్రలో చెప్పులతో స్వాగతం పలుకుతున్నటు వంటి సంఘటనలు తలుచుకునే భయపడుతున్నారు వైసీపీ నేతలు. అందుకే ప్రతిపక్షాల మీద, కూటమి అభ్యర్థుల మీద లేనిపోని కేసులు పెట్టి, నామినేషన్ దాఖలు చేసే లోపల వారి మీద ఎర చరిత్రను పూసి నామినేషన్ వేయకుండా చేయాలని ఓ పెద్ద కుట్రపన్నారు. చోడవరంలో కూటమి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ మీద కేసు పెట్టడం అందుకు ఉదాహరణ. ఇలాంటి కేసులు ఎన్ని పెట్టి కూటమి అభ్యర్థులను నైతికంగా భయపెట్టి వైసీపీ పాపం కడుక్కోవాలనుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా పోటీకి నిలబడేటటువంటి అభ్యర్థులు మీ సమీప జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి లేదా పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి ఈరోజు వరకు మీ మీద ఎన్ని కేసులు ఉన్నాయ్ అనేది లిఖితపూర్వక పత్రాలు తీసుకుని దగ్గర పెట్టుకోండి. లేనిపక్షంలో నామినేషన్ దాఖలు చేసే సమయానికి కొత్త కేసులు పెట్టి, అవసరమైతే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేసి ఎన్నికల్లో నిలబడకుండా చేయాలని ఒక పెద్ద కుట్రను వైసీపీ పార్టీ చేస్తోంది. కాబట్టి అభ్యర్థులు ఒకసారి అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

ఈ మధ్యనే బొత్స గారు స్థానికత అనే అంశాన్ని బాగా మాట్లాడుతున్నారు. విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి భరత్, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ స్థానికులు కాదని చాలా గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. అయ్యా బొత్స గారు నెల్లూరు నుంచి నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని తీసుకొచ్చి ఇక్కడ ఎంపీగా నిలబెట్టినప్పుడు మీరు ఏం చేశారు? అదే నెల్లూరు నుంచి సుబ్బారెడ్డి గారికి సీట్ ఇచ్చినప్పుడు మీరేం చేశారు? వైసీపి మూడు జిల్లాల సమన్వయ కర్త విజయ సాయి రెడ్డి, వై వి సుబ్బారెడ్డి, నజ్జల రామకృష్ణ రెడ్డి లు స్థానికేతరులు కాదా? ఇంకా గట్టిగా మాట్లాడితే మీ ఓటర్ ఐడి ఏ జిల్లాలో ఉంది? పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ గారి ఓటర్ ఐడి ఏ జిల్లాలో ఉంది. మీరు స్థానికత గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది అంటూ టిడిపి వారు తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ పోతన్నరెడ్డి, బీజేపైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ సాయి సుదర్శన్, బీజేపైఎం మాజీ అధ్యక్షులు కాళ్ళ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपशमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

Compli

వైభవంగా ఉగాది సంబరాలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం ఆధ్వర్యంలో శనివారం వైభవంగా ఉగాది సంబరాలు నిర్వహించారు. అరిలోవ ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపకార్ సేవా సంస్థ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు సభ్యుల ఉద్దేశించి మాట్లాడారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ నిరంతరం దైవ కార్యక్రమాలలో పాల్గొని పురోహితులు అర్చకుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. పంచాంగ కర్త జ్యోతిష్య విశారద బ్రహ్మశ్రీ తెన్నేటి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులు సమిష్టిగా తమ సమస్యలు పరిష్కరించే దిశగా సాగాలని సూచించారు. పురజనుల హితము కోరుకునే బ్రాహ్మణుడు సమాజంలో మార్గదర్శిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామేశ్వర శర్మ, మావుడూరు కిషోర్ కుమార్ శర్మ, సంఘం వ్యవస్థాపకులు పంతుల వెంకటరమణ శర్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ తెన్నేటి శ్రీనివాస శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం సంఘం అధ్యర్యంలో సభ్యులకు నూతన వస్త్రాలు నూతన పంచాంగాలు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు.

జీవీఎంసీ 84 వ వార్డు విలీన గ్రామాలలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జీవీఎంసీ 84వ వార్డు విలీన గ్రామాలైన సిరసపల్లి, కొత్తూరు నర్సింగ రావుపేట, కొప్పాక గ్రామాల్లో ఈగల మహేష్ అధ్యక్షతన వైసిపి ఆర్గిపి పార్టీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం సిరసపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లి పరిశీలకులు శరగడం చిన అప్పల నాయుడు అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, సూకంబిక దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, కసింకోట మండలం పార్టీ

ప్రెసిడెంట్ మలసాల కిషోర్ విచ్చేశారు. భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చేసారన్నారు. మే 13న జరగబోయే ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాల నాయుడుని గెలిపిస్తే అనకాపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కరణం సురేష్, చేబోలు సత్య, గొల్లవిల్లి జానకి రామ్, పన్నీరు మహేష్, సిరసపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి సత్తిబాబు, గుమ్మల కనకరాజు,గొల్ల లక్ష్మి, చింతల రాము, నెట్టిమి రామచంద్ర, వానపల్లి గంగాధర్, సిమ్మ రమేష్, తెప్పల ప్రసాద్, అరిగా అప్పారావు, గొల్లవిల్లి అప్పారావు, గొల్లవిల్లి రమణ, ఈగల శ్రీను, మెడిశెట్టి నాగరాజు, నమ్మి రాజు, అక్కిరెడ్డి రాజు, ఇంటిగ నాగు, నమ్మి వినయ్, మడక సంజీవరావు, పొట్నూరు రాము, బొజ్జా నానాజి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్న విశ్రాంత ఉద్యోగి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఫిజిక్స్ విభాగం విద్యార్థులకు ఓఎన్‌జీసీ విశ్రాంత డిప్యూటి జనరల్ మేనేజర్ ఎన్.చంద్ర బాబు ఉపకార వేతనాలను అందించడానికి ముందుకు వచ్చారు. శనివారం విభాగంలో విద్యార్థులకు రూ 16 వేలు ఉపకార వేతనాలుగా అందించారు. ప్రతీ నెల విభాగంలో అవసరమైన విద్యార్థులకు రూ 3 వేలు ఉపకార వేతనంగా అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఏయూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉపకార వేతనాలను అందించడానికి వచ్చిన ఓఎన్‌జీసీ విశ్రాంత అదికారి చంద్రబాబుని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ప్రతిభ కలిగి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఇటువంటి సహాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో

విభాగాధిపతి ఆచార్య సి.వి నాయుడు, విభాగ ఆచార్యులు పి.శ్రీనాథ రావు, ఎం.జగన్నాథ రావు, ఆచార్య జి.శ్రీనివాస రావు, డాక్టర్ ఎం.జె ప్రకాష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం

మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా

లింగసముద్రం మండలం, మొగలిచెర్ల గ్రామము లో సిద్ధిపొందిన అవధూత

శ్రీదత్తాత్రేయస్వామి వారి మాలధారణ

(మండలదీక్ష)

2024 ఏప్రిల్ నెల 1,2,3 తేదిలలో మండల దీక్ష మరియు అర్ధ మండల దీక్ష 2024 ఏప్రిల్ నెల 21, 22 తేదిలలో శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము వద్ద ఇవ్వబడును.

భక్తులెవ్వరు శ్రీ దత్తాత్రేయ స్వామి మండల దీక్ష తీసుకొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

కలశ మహోత్సవం మే నెల 18 వతేది శనివారం జరుగును. మే నెల 19 ఆదివారం రాత్రి కి శ్రీదత్తాత్రేయ స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా దత్తదీక్ష స్వాములచే పిండలిభజన అగ్ని గుండ ప్రవేశం మరియు దీక్ష విరమణ జరుగును.

గమనిక : మండలదీక్ష తీసుకొను భక్తులకు దీక్షమాలలు శ్రీదత్తాత్రేయ స్వామి వారి సమాధి వద్ద పూజచేసిన పిదప ఆ మాలలచే దీక్ష ఇవ్వబడును.

వివరములకు: వ్యవస్థాపక ధర్మకర్త , శ్రీదత్తాత్రేయ స్వామి మందిరము

99 08 97 36 99 99 48 74 28 65

అనకాపల్లిలో కన్నుల పండువగా శ్రీ నూకాంబికా అమ్మవారి ఊరేగింపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి మాలధారణ సంఘం వ్యవస్థాపకులు గురుమాత పాలిమేర శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ నూకాంబిక అమవారి ఊరేగింపు అత్యంత వైభవోపేతంగ జరిగింది. ఈనెల 7న జరుగు కొత్త అమావాస్య జాతర సందర్భంగా ఊరేగింపు తో పాటు ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. అలాగే అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై పట్టణ పురవీధుల్లో గుండా ఊరేగించారు. నూకాంబిక ఆలయం వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపును ఆలయ కార్య నిర్వహణ అధికారి బందారు ప్రసాద్, జిల్లా కోకో సంఘం అధ్యక్షుడు దాడి జైవీర్ అమ్మవారి విగ్రహానికి పూజలు చేసి ప్రారంభించారు. అమ్మవారి మాల ధారణ చేసిన భక్తులు అమ్మవారి శూ లా లు వేసుకొని తలపై ఘాటాలు పెట్టుకొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపులో రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా రాష్ట్ర ఇతర ప్రాంతాల నుండి నేలవేశాలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. అమ్మవార్లు, ఆంజనేయుడు బృందం, పంటి అనేక నేల వేషాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అమ్మవారి నామస్మరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. అమ్మవారి జాతరలో 24 జానపద కళారీతులు చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో. మాలధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఊరేగింపు పట్టణ పురవీధుల గుండా సాగి తిరిగి ఆలయానికి చేరుకొని మాలదారులు అమ్మవారి ఘటాలను అమ్మవారి ముందు సమర్పిస్తారు.

శ్రీ

మహాలక్ష్మి 7032169895

కొమరగిరి 9110753646

శ్రీ లలిత కేటరింగ్

మీ ఇంటివద్దకే డెలివరీ చార్జీలు అదనం

వివాహాది శుభకార్యాలకు సంప్రదించండి.

బ్రాహ్మణ భోజనం రూ.129/-లకే

srilalitaconsultancyservices@gmail.com

రాజమండ్రి

నారాయణ్ సేవా సంస్థాన్

నర్ సేవా నారాయణ్ సేవ

యొక్క సంయుక్త ఆధ్వర్యంలో

డిసేబుల్డ్ స్క్రీనింగ్ - సెలక్షన్ మరియు ఆపరేషన్ కోసం నారాయణ్ లింబ్ (కృత్రిమ అవయవాలు) మరియు క్యాలిపర్ కొలత శిబిరం

తేదీ : 07-ఏప్రిల్ 2024, ఆదివారం ఉ | 10.00AM నుండి 4.00PM వరకు

స్థలం : విశ్వనాధ్ కన్వెన్షన్, కళావాణి ఆడిటోరియం, పోర్ట్ స్టేడియం, అక్కయ్య పాలెం, విశాఖపట్నం- (ఆంధ్ర ప్రదేశ్)

క్యాంపింగ్ సేవలు :

- క్లబ్ ఫుట్ మరియు సరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న వికలాంగులను డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆపరేషన్‌కోసం ఎంపిక చేస్తారు.
- శిబిరంలో జన్మత : వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు మరియు వికలాంగ సోదరులు,సోదరీమణులు,ఆర్థులైతే,ఆపరేషన్‌కోసం ఉదయపూర్కు పంపబడుతారు.
- ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన, కాళ్ళు లేని వికలాంగులైన సోదరులు, శిబిరంలో కృత్రిమ అవయవాలు కోసం కొలతలు తీసుకుంటారు.
- శిబిరంలో, వికలాంగ సోదరలు మరియు సోదరీమణులు తమ ఆధార్ కార్డ్ ఫోటోకాపీ మరియు 2 ఫొటోలు, వికలాంగులుల సదరం సర్టిఫికెట్ తీసుకురావాలి.

దరఖాస్తుదారుల

కైలాష్ 'మానవ్' వ్యవస్థాపకుడు & చైర్మన్ నారాయణ్ సేవా సంస్థాన్

ప్రశాంత్ అగర్వాల్ అధ్యక్షుడు నారాయణ్ సేవా సంస్థాన్

రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించండి వలసిన నెంబర్స్ 040-24743188, 9573938038

www.narayanseva.org | info@narayanseva.org | +91 294 662 2222 | +91 7023509999

ఈ శిబిరంలో, అధిక సంఖ్యలో దివ్యంగా సోదరులు మరియు సోదరీమణులందరూ పాల్గొని శిబిరం యొక్క ప్రయోజనాలను పొందగలరు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676